

నట్టేట ముంచిన నకిలీ విత్తనాలు!

● పత్తి పంటను తొలగించుకున్న రైతులు



పంటను తొలగిస్తున్న దృశ్యం

వజ్రకరూరు(ఉరవకొండ), నవంబరు9(ఆంధ్రజ్యోతి): నకిలీ పత్తి విత్తనాలు రైతులను నట్టేట ముంచాయి. కాయ పగలక, గత్యంతరం లేక రైతులు పంటను తొలగించారు. వజ్రకరూరు మండలంలోని ధర్మపురి గ్రామానికి చెందిన కేశవరెడ్డి, రామిరెడ్డి, ధనలక్ష్మి, హనుమంతురెడ్డి 48 ఎకరాల్లో పత్తి సాగు చేశారు. ఐదు నెలలైనా కాయపగల లేదని తెలిపారు. రూ.23లక్షలదాకా పెట్టుబడి పెట్టినట్లు పేర్కొన్నారు. పత్తి ఏపుగా పెరిగినా కాయ పగలక నష్ట పోయినట్లు తెలిపారు. దీంతో పంటను తొలగిస్తున్నట్లు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. నకిలీ విత్తనాలే కారణమని ఆరోపించారు.

18.35 లక్షల ఎకరాల్లో ఈ పంట నమోదు

అనంతపురం అర్బన్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): ఖరీఫ్‌లో జిల్లాలో 19.01 లక్షల ఎకరాలకు (సాగు చేసిన పంట పొలాలు, బీడు పొలాలు)గాను ఇప్పటి దాకా 18.35 లక్షల ఎకరాల్లో (96.5 శాతం) ఈ పంట నమోదు చేశారు. ఈనెల 9 నుంచి 12వ తేదీదాకా సామాజిక తనిఖీలో భాగంగా తుది జాబితాను రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శించాలని ఆదేశించారు. తొలిరోజు ఆదివారం రైతు కేంద్రాల్లో ఎక్కడా జాబితాను ప్రదర్శించలేదు. ఇందుకు మరో రెండు రోజులు పట్టే అవకాశం ఉన్నట్లు సమాచారం.

సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు

● వైసీపీ మాజీ ఎంపీటీసీపై కేసు

తాడిపత్రి, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): కూటమి నేతలపై సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టిన వైసీపీకి మాజీ ఎంపీటీసీ రవికుమార్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. పట్టణ సీఐ ఆరోహణరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని గన్నెవారిపల్లి మాజీ ఎంపీటీసీ రవికుమార్ రెండ్రోజుల క్రితం సోషల్‌మీడియాలో 'మా ప్రభుత్వం వచ్చిన తర్వాత మూల్యం చెల్లించుకోక తప్పదం'టూ కూటమి నేతలను ఉద్దేశించి పోస్టులు పెట్టాడు. కూటమి నేతలపై అనుచిత పోస్టులు పెట్టడంతో అతడిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

అంతుచిక్కని రహస్యం..!

తుంగభద్ర ఎగువ కాలువలో మృతదేహాలు

వరుసగా మూడు కొట్టుకొచ్చిన వైనం..

పట్టించుకోని పోలీసులు



(7వ పేజీలో..)


ఉపాధ్యాయులకు రక్షణ కల్పించండి

పోలీసులకు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఫిర్యాదు (7లో)

సమస్యలను పరిష్కరించాలి

ఈయూ రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదరరావు (7లో)

టమోటా కిలో రూ. 23



అనంతపురంరూరల్,నవంబరు 9(ఆంధ్రజ్యోతి): కక్కలపల్లి టమోటా మార్కెట్లో ఆదివారం టామోటాలు కిలో గరిష్ఠంగా రూ.23తో అమ్ముడుపోయినట్లు రాప్తాడు మార్కెట్ యార్డు కార్యదర్శి రూప్‌కుమార్ తెలిపారు. అలాగే కనిష్ఠంగా రూ.10తో, సరసరిగా రూ.16తో విక్రయాలు జరిగా యన్నారు. మార్కెట్‌కు 2120 టన్నుల టమోటాలు వచ్చినట్లు పేర్కొన్నారు.



ఓవరాల్ చాంపియన్ ట్రోఫీతో అనంతపురం జట్టు సంబరం..



ఖోఖో ఆడుతున్న ఉద్యోగిని

జయహో..

అనంత ఆతిథ్యం.. ఆట అదుర్స్

రెవెన్యూ క్రీడాపోటీల్లో ఓవరాల్ చాంపియన్‌గా అవతరణ

● అట్టహాసంగా ముగింపు ఉత్సవాలు ● ఆటలు ఆడుతూ సందడి చేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు



గెలిచిన ఆనందంలో అనంతపురం జట్టు

అనంతపురం క్లాక్‌టవర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఆతిథ్యంలోనే కాదు, ఆటలోనూ అనంతపురం అదరగొట్టింది. రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడాపోటీల్లో ఓవరాల్ చాంపియన్‌గా అవతరించింది. స్థానిక ఆర్డీటీ స్టేడియంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడా, సాంస్కృతిక పోటీలు ఆదివారం ముగిశాయి. చివరి రోజున పోటీలు హోరాహోరీగా సాగాయి. ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, బీసీ సంక్షేమశాఖ

(మిగతా 7లో...)



కబడ్డీ.. హోరాహోరీ..



ఆర్డీటీ స్టేడియంలో బాణసంచా వెలుగులు

రాయదుర్గానికి రెండు స్టీల్ పరిశ్రమలు

● ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో రూ.వెయ్యి కోట్ల వ్యయంతో రెండు స్టీల్ పరిశ్రమలు ఏర్పాటు కాబోతున్నాయనీ, త్వరలోనే ప్రారంభించే అవకాశం ఉందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. పట్టణంలోని 11వ వార్డులో కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఆదివారం ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంపై విశ్వాసంతో పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వస్తున్నారన్నారు. అందులో భాగంగానే నియోజకవర్గంలో రెండు స్టీల్ పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, పద్మశాలి డైరెక్టర్ పొరాళ్ల పురుషోత్తం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

● నీటి కోసం నదికి..

బొమ్మనహాళ్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి) మండలంలోని కల్లుదేవనహళ్లి గ్రామానికి తాగునీరు సరఫరా అయ్యే మోటార్లు పనిచేయకపోవడంతో సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. ఫలితంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటి కోసం మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు సైతం కిలోమీటరు దూరం నడుస్తున్నారు. కొందరు ఎద్దుల బండ్లలో డ్రములు, బకెట్లు వేసుకుని వేదవతి హగరి నది తీరం వైపు వెళ్లి నీరు తెచ్చుకుంటున్నారు. మోటార్లు పనిచేయడం లేదని పలుమార్లు అధికారులకు సమాచారం ఇచ్చినా.. పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోయారు. అధికారులు తక్షణమే మోటార్లకు మరమ్మతులు చేయించి నీటి సరఫరాను పునరుద్ధరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



వేదవతి హగరి నుంచి నీరు తీసుకుంటున్న ప్రజలు

పనితీరే కొలమానం..!

● టీచర్ నుంచి డీఈఓ వరకు కేపీఐ విధానం ● విద్యాశాఖాధికారులు, టీచర్లలో టెన్షన్ (వివరాలు 7వ పేజీలో)

మెనూ మ్యాటర్.. చిన్న కథకాదు..!

మెనూకు సరిపడని మెస్ చార్జీలు



హాస్టల్ వసతి సముదాయం

కోతలు పెడుతున్న వార్డెన్లు

పిల్లలకు అందని నాణ్యమైన భోజనం

సంక్షేమ హాస్టళ్లలో దారుణ పరిస్థితులు



హాస్టల్ విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న జేసీ శివనారాయణ శర్మ

● బీసీ హాస్టళ్లు-55, విద్యార్థులు 5415
● ఎస్సీ హాస్టళ్లు 50, విద్యార్థులు 5000
● ఎస్టీహాస్టళ్లు 12, విద్యార్థులు 1026

అనంతపురం విద్య, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): పాలకులు మారుతున్న సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో మార్పు కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచకపోవడంతో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించలేకపోతున్నట్లు వార్డెన్లు వాపోతున్నారు. ప్రభుత్వం ఇచ్చే బిల్లు సరిపడక మెనూకు కోతలు పెడుతున్నారు. దీన్ని ఆసరా చేసుకున్న కొందరు అధికారులు వార్డెన్లను బెదిరిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

నెలకు ఓ విద్యార్థికి రూ.1400

సంక్షేమహాస్టళ్లకు సంబంధించి 2022లో మూడు నుంచి పదో తరగతి వరకు ఒక్కో విద్యార్థికి రూ.1200నుంచి రూ.1400లకు మెస్ చార్జీలను పెంచారు. ప్రతిరోజు ఉదయం టిఫిన్, సాయంత్రం 4-30గంటలకు మెనూ మేరకే స్నాక్స్, రాత్రి భోజనం అందించాల్సి ఉంటుంది. వారానికి మూడు రోజులు చికెన్, ప్రతిరోజు ఉదయం పాలు, రాత్రి భోజనం తర్వాత అరటిపండు ఇవ్వాలి. ఇక కళాశాల హాస్టళ్లలో ఒక్కో విద్యార్థికి నెలకు రూ.1600 ఇచ్చారు. ఇక్కడ వారానికి రెండురోజులు చికెన్ పెట్టాలి. రోజూ పాలు, పండు, చిక్కీ ఇవ్వాల్సి ఉంది.

పెరిగిన చిక్కీ భారం

ఒక్కో విద్యార్థికి మెస్ చార్జీ రూ.1200 ఇచ్చేటపుడు ఒక చిక్కీ ధర రూ.3-25పైసలు ఉండగా రూ1400 చేసిన తర్వాత ఒక చిక్కీ ధర రూ.3-95పైసలు చేశారు. ఒక హాస్టల్‌లో 250మంది ఉంటే చిక్కీకి రోజుకు దాదాపుగా రూ.1000, నెలకు రూ.30వేలు పోతుంది. ఇదికూడా మెనూ సొమ్ములోనే వార్డెన్లు చెల్లించాల్సి ఉంటుంది. వచ్చే మెనూ సొమ్ములో అధికభాగం చిక్కీలకే సరిపోతుండటంతో వార్డెన్లు లబోదిబోమంటున్నారు. దీంతో పిల్లలకు మెనూ మేరకు నాణ్యమైన భోజనం, అల్పాహారం, స్నాక్స్ అందించలేకపోతున్నారు.

మెస్‌చార్జీలు పెంచాలనే పోరాటం



మార్కెట్‌లో ధరలు విపరీతంగా పెరిగాయి, కానీ ఆమేరకు హాస్టల్ పిల్లలకు మెస్ బిల్లులు ఇవ్వడంలేదు. జైళ్లలో ఉంటున్న ఖైదీలకు రోజుకు రూ.150లు ఇస్తున్నారు. అదే కాలేజీ హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్న పేదపిల్లలకు రోజుకు రూ.53లు ఇస్తున్నారు. ఇది బాధాకరం, పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు నెలకు రూ.2,500లు ఇవ్వాలి. అప్పుడే మెనూ అమలవుతుంది. దీని కోసం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడుతుంది. ఈనెల12న అనంతపురంలోనే వేలాదిమందితో సమావేశం ఏర్పాటు చేశాం.

-కుల్లాయిస్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి

నెలకు రూ.3 వేలు ఇవ్వాలి



హాస్టల్ పిల్లలకు ఇపుడు ఇస్తున్న మెస్‌చార్జీలు ఏమాత్రం సరిపోవడం లేదు. వార్డెన్లు సైతం మెనూ అమలు చేయకుండా కోతలు పెడుతున్నారు. దీంతో విద్యార్థులు అర్ధాకలితో అలమటిస్తున్నారు. అందుకే మెస్‌చార్జీలు నెలకు రూ.3వేలు చెల్లించాలని పోరాటం చేస్తున్నాం.

- పరమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి

మా చేతుల్లో లేదు



ప్రభుత్వం ఇచ్చే మెస్ చార్జీలతో మెనూ అమలు చేయడం కష్టంగా ఉందని పలువురు వార్డెన్లు చెబుతున్నారు. రాష్ట్రస్థాయిలోను వార్డెన్ల సంఘం నాయకులు రాష్ట్ర ఉన్నతాధికారులకు వినతిపత్రాలు ఇస్తున్నారు. మెస్ చార్జీల పెంపు నిర్ణయం ప్రభుత్వం తీసుకోవాల్సి ఉంటుంది. మాచేతుల్లో ఏమీ లేదు.

-కుష్బూకొఠారి, డీడీ, ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖలు

12న జిల్లాస్థాయి యువజనోత్సవాలు

అనంతపురం క్లాక్‌టవర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): జిల్లాస్థాయి యువజనోత్సవాలు ఈనెల 12వ తేదీన స్థానిక ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించనున్నట్లు జిల్లా యువజన సంక్షేమశాఖ అధికారి రవిశంకర్ రెడ్డి ఆదివారం ప్రకటనలో తెలిపారు. 15-29 ఏళ్ల వయసు కలిగిన యువతీ, యువకులు జానపదనృత్యం, జానపద పాట, కథారచన, పెయింటింగ్, ప్రసంగం, కవితా రచన, సైన్స్‌మేళా అంశాల్లో పోటీ పడవచ్చన్నారు. జిల్లాస్థాయిలో గెలుపొందిన వారు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవుతారన్నారు. వివరాలు, పేర్ల నమోదుకు 9959517370, 8142358911, 9849913062 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

CUB TRUST AND EXCELLENCE SINCE 1904
సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in
ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

ఋణగ్రహీతలు/హామీదారులు: నం.1) మెస్సర్స్ శ్రీ పద్మావతి ట్రేడర్స్, డి.నం.15, శ్రీనివాస కాంప్లెక్స్, గుత్తి రోడ్, అనంతపురం, ఆంధ్రప్రదేశ్- 515001. నం.2) శ్రీ గూడూరు హర్ష వర్ధన్, తండ్రి జి.చంద్ర శేఖర్, డి.నం.21-35, బదారావు వీధి, ఓల్డ్ టౌన్, అనంతపురం, ఆంధ్రప్రదేశ్-515001. నం.3) శ్రీమతి జి. వైష్ణవి, భర్త హర్ష వర్ధన్, డి.నం.21-35, బదారావు వీధి, ఓల్డ్ టౌన్, అనంతపురం, ఆంధ్రప్రదేశ్-515001 వారి నుండి 06.11.2025 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, బకాయితో కలిపి 05.11.2025 నాటికి రూ.59,36,633/- (రూపాయలు యాభై తొమ్మిది లక్షల ముప్పై ఆరు వేల ఆరు వందల ముప్పై మూడు మాత్రమే)లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002, క్రింద, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంకుకు తనఖా పెట్టబడిన స్థిరాస్తి
(శ్రీ గూడూరు హర్ష వర్ధన్, తండ్రి జి.చంద్రశేఖర్‌కు చెందిన ఆస్తి)

అనంతపురం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా మరియు అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న ఆస్తి మరియు ఆస్తి వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నవి: (నమోదిత సేల్ డీడ్ 5393/2018 తేది.26.04.2018), పాత వార్డు: 4, కొత్త 8, ప్రస్తుతం:12 టి.ఎస్ నం.1999/3బి4ఎ, విస్తీర్ణం ఎ.1.11.25 పైకి, విస్తీర్ణం ఎ 0.05.17 పైకి, ప్లాట్ నం.5: డోర్ నం. పాత: లేదు, కొత్త: లేదు, ప్రస్తుతం: 12/72/EI ప్రస్తుతం: 12/169, అసెస్మెంట్ నం: పాత: లేదు, కొత్త: లేదు, ప్రస్తుతం: 11844, ప్రస్తుతం: 1001005982, ఎల్‌పి నం.125/81. పైన పేర్కొన్న భవనం కూల్చివేసి ప్రస్తుతం ఖాళీ ప్రదేశం ఉన్నది. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నం.8 మరియు 9, పశ్చిమం: 30 అడుగుల రోడ్డు, ఉత్తరం: ప్రస్తుతం ప్లాట్ నం.4లో బహిరంగ స్థలం (గతంలో బి.చిన్నప్ప రెడ్డి ఇల్లు), దక్షిణం: పి. తిప్పయ్య శెట్టి విక్రయించిన గూడూరు చంద్రశేఖర్ ఇల్లు. కొలతలు: తూర్పు నుండి పశ్చిమం: ఉత్తరం వైపు: 60 అడుగులు లేదా 18.29 మీటర్లు, తూర్పు నుండి పశ్చిమం: దక్షిణం వైపు: 60 అడుగులు లేదా 18.29 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం: తూర్పు వైపు: 16 అడుగులు లేదా 4.88 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం: పశ్చిమం వైపు: 15 1/2 అడుగులు లేదా 4.72 మీటర్లు. మొత్తం విస్తీర్ణం: 105 చదరపు గజాలు.

రిజర్వు ధర: రూ. 76,00,000/-
(రూపాయలు డెబ్బైఆరు లక్షలు మాత్రమే)

వేలం వివరాలు

టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
17-12-2025	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, అనంతపురం శాఖ 15/703, కమలానగర్, శ్రీకంఠం సర్కిల్, జన్నా బరన్ మార్ట్ ఎదురుగా, అనంతపురం, ఆంధ్రప్రదేశ్-515001. టెలిఫోన్ నం.08554-279777, సెల్ నం.9396643830

టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, అనంతపురం శాఖ, 15/703, కమలానగర్, శ్రీకంఠం సర్కిల్, జన్నా బరన్ మార్ట్ ఎదురుగా, అనంతపురం, ఆంధ్రప్రదేశ్-515001 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా అలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీలు ఎన్వలప్‌లలో నిర్దిష్టపరచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం.08554-279777, సెల్ నం.9396643830లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "ఏది ఎక్కడ ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకోనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేది : 07.11.2025 అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287, టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

CUB TRUST AND EXCELLENCE SINCE 1904
సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in
ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

ఋణగ్రహీతలు/హామీదారులు: నం.1) మెస్సర్స్ ఉమాదేవి శారీ హౌస్, డి.నం.5-194, పాత గీతానగర్, ఇందిరానగర్, సోమందెపల్లి, పెనుకొండ (టి), అనంతపురం జిల్లా- 515122; నం.2) శ్రీ సి. వేణుగోపాల్ తండ్రి సి. క్రిష్టప్ప, డి.నం.5-194, పాత గీతానగర్, ఇందిరానగర్, సోమందెపల్లి, పెనుకొండ (టి), అనంతపురం జిల్లా- 515122; నం.3) శ్రీ సి. క్రిష్టప్ప తండ్రి సి. లక్ష్మయ్య, డి.నం.5-194, పాత గీతానగర్, ఇందిరానగర్, సోమందెపల్లి, పెనుకొండ (టి), అనంతపురం జిల్లా- 515122; నం.4) శ్రీమతి సి. లక్ష్మీదేవి భర్త సి. క్రిష్టప్ప డి.నం.5-194, పాత గీతానగర్, ఇందిరానగర్, సోమందెపల్లి, పెనుకొండ (టి), అనంతపురం జిల్లా - 515122 వారి నుండి 04-11-2025 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, ఏవేని ఇతర బకాయితో కలిపి 03-11-2025 నాటికి రూ.22,20,797/- (రూపాయలు ఇరవై రెండు లక్షల ఇరవై వేల ఏడు వందల తొంభై ఏడు మాత్రమే) లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి/ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే టెండరు- సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంకుకు తనఖా పెట్టబడిన స్థిరాస్తులు
షెడ్యూలు-ఎ
(శ్రీ సి. వేణుగోపాల్ తండ్రి సి. క్రిష్టప్పకు చెందిన ఆస్తి)

ఐటమ్ నం.1: హిందూపురం రిజిస్ట్రేషన్ జిల్లా, పెనుకొండ సబ్‌రిజిస్ట్రేషన్ జిల్లా, సోమందెపల్లి గ్రామం, గీతానగర్, 5వ వార్డు, సర్వే నం.61, డోర్ నం.5/171 (పైన డోర్ నం.5/192 నుండి 194) వద్దగల భూమి మరియు అందులో ఇప్పుడు ప్రస్తుతమున్న మరియు భవిష్యత్తులో నిర్మించబోయే భవనం యావత్తు. విస్తీర్ణం: 341 చ.గజాల భూమి మరియు భవనం కొలతలు: తూర్పు: తూర్పు నుండి పశ్చిమం - 59 అడుగులు x ఉత్తరం మరియు దక్షిణం - 52 అడుగులు లేదా 18.000 మీటర్లు x 15.87 మీటర్లు లేదా 341.00 చ. గజాల ఆస్తి సరిహద్దులు: తూర్పు: దారి మరియు 2వ ఐటమ్ రూములు, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: సి. రామకృష్ణ ఆస్తి, దక్షిణం: సి. ప్రసాద్ ఆస్తి. అనుబంధం:1ఎ, రూఫ్ స్వభావం: ఆర్‌సీసీ, భవనం వయస్సు: 10 సంవత్సరాలు, మొత్తం విస్తీర్ణం: 341 చ.గజాలు (3,068 చ.అ.), డోర్ నం.5/171 (పైన డోర్ నంబర్లు 5/192 నుండి 194).
ఐటమ్ నం.2: హిందూపురం రిజిస్ట్రేషన్ జిల్లా, పెనుకొండ సబ్‌రిజిస్ట్రేషన్ జిల్లా, సోమందెపల్లి గ్రామం, గీతానగర్, 5వ వార్డు, సర్వే నం.61, డోర్ నం.5/172 నుండి 175 వద్దగల భూమి మరియు అందులో ఇప్పుడు ప్రస్తుతమున్న మరియు భవిష్యత్తులో నిర్మించబోయే భవనం యావత్తు. విస్తీర్ణం: 54 చ.గజాల భూమి మరియు భవనం కొలతలు: తూర్పు నుండి పశ్చిమం - 13 అడుగులు x ఉత్తరం మరియు దక్షిణం - 37 అడుగులు లేదా 3.99 మీటర్లు x 11.33 మీటర్లు లేదా 54.00 చ. గజాల ఆస్తి సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పశ్చిమం: 1వ ఐటమ్ ఆస్తి, ఉత్తరం: దారి, దక్షిణం: సి. ప్రసాద్ ఆస్తి. అనుబంధం: 1ఎ, రూఫ్ స్వభావం: కడప శ్లాబ్, భవనం వయస్సు: 10 సంవత్సరాలు, మొత్తం విస్తీర్ణం: 54 చ.గజాలు (486 చ.అ.), డోర్ నం.5/172 నుండి 175, ప్లింత్ ఏరియా: 481 చ.అడుగులు.

రిజర్వు ధర: రూ. 56,00,000/-
(రూపాయలు యాభై ఆరు లక్షలు మాత్రమే)

వేలం వివరాలు

టెండరు-సహిత-వేలం అమ్మకం తేది:	ప్రదేశం
16-12-2025	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, హిందూపురం శాఖ, 1-3-2సి, ఎస్‌వీఆర్ కాంప్లెక్స్, పెనుకొండ రోడ్, హిందూపురం, అనంతపురం, ఆంధ్రప్రదేశ్-515201. టెలిఫోన్ నం.08556-221223, సెల్ నం.9393919220

టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, హిందూపురం శాఖ, 1-3-2సి, ఎస్‌వీఆర్ కాంప్లెక్స్, పెనుకొండ రోడ్, హిందూపురం, అనంతపురం, ఆంధ్రప్రదేశ్-515201 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా అలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీలు ఎన్వలప్‌లలో నిర్దిష్టపరచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు. టెలిఫోన్ నం.08556-221223, సెల్ నం.9393919220లను సంప్రదించ వచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకోనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేది : 06.11.2025 అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287, టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

ఉపాధ్యాయులకు రక్షణ కల్పించండి

పోలీసులకు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఫిర్యాదు

యాడికి, నవంబరు9(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు క్రమశిక్షణలో ఉండాలని ఉపాధ్యాయుల మందలింపును జీర్ణించుకోలేక కొందరు విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై దాడులకు సిద్ధమవుతున్నారని, వారి నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి ఇటీవల పోలీస్‌స్టేషన్‌లో పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఆదర్శ పాఠశాలలో కొందరు విద్యార్థుల ఆగడాలు, అసభ్య ప్రవర్తనలు ఎక్కువ కావడంతో వారిని మందలించి, తల్లిదండ్రులను పిలిపించి తెలియజేశారు. దీనిని జీర్ణించుకోలేని విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై ఆగ్రహంతో హెచ్చరికలు చేసినట్లు తెలిసింది. తల్లిదండ్రులు అతిగా స్పందించి ఉపాధ్యాయులపై దూకుడుగా ప్రవర్తించినట్లు సమాచారం. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని పాఠశాల భద్రత, సజావుగా పనిచేయడానికి ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని కోరుతూ ప్రిన్సిపాల్ పోలీస్‌స్టేషన్‌లో విన్నవించడం గమనార్హం. విద్యార్థులకు మొబైల్ ఫోన్లు సరైన వాడకం, పాఠశాలలో అమ్మాయిలు, అబ్బాయిల మధ్య సరైన ప్రవర్తన, సాధారణ క్రమశిక్షణ గురించి పాఠశాల ప్రిన్సిపాల్ సలహా ఇచ్చినపుడు దానిని పాటించాల్సిన విద్యార్థులు, పాటించేలా చేయాల్సిన తల్లిదండ్రులు అతిగా స్పందించడంతోనే సమస్య తలెత్తినట్లు తెలిసింది. దీంతో ప్రిన్సిపాల్, పాఠశాల సిబ్బంది అభద్రతా భావంలో ఉన్నారు. ఈ నేపథ్యంలోనే తమకు రక్షణ కల్పించాలని కోరుతూ ఈనెల 6న ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సమస్యలను పరిష్కరించాలి

ఈయూ రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదరరావు



సమావేశంలో మాట్లాడుతున్న పలిశెట్టి దామోదరరావు

అనంతపురం టౌన్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): ఏపీఎస్ ఆర్టీసీలో సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్(ఈయూ) రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదరరావు డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఐ జిల్లా కార్యాలయంలో ఈయూ జిల్లా అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకం విజయవంతం కోసం ఎండీ నుంచి కిందిస్థాయి సిబ్బంది వరకూ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. సిబ్బందికి ఎదురయ్యే ఇబ్బందులను పరిష్కరించేదిశగా ప్రభుత్వం, యాజమాన్యం చొరవ చూపాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగోన్నతుల విషయంలో డివిజన్ స్థాయి సీనియారిటీలో ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. స్త్రీశక్తి పథకాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు రాష్ట్రానికి కనీసం మూడు వేల బస్సుల అవసరం ఉందన్నారు. పదివేల పోస్టులు భర్తీ చేయాలని కోరారు. బస్సులు పెంచక, సిబ్బంది నియామకాలు చేపట్టకపోవడంతో పని భారం పెరిగిపోతోందని ఆందోళన వ్యక్తంచేశారు. కొన్ని ప్రాంతాల్లో స్త్రీశక్తి బస్సుల్లో విధులకు వెళ్లాలంటేనే కండక్టర్లు, డ్రైవర్లు భయపడే పరిస్థితి ఉందని తెలిపారు. తనిఖీ అధికారులు రాస్తున్న కేసులపై వాస్తవ పరిస్థితులు గమనించకుండా డిపో మేనేజర్లు సస్పెండ్ చేస్తున్న విధానాలను మానుకోవాలని డిమాండ్ చేశారు. కాలం చెల్లిన బస్సుల స్థానంలో కొత్తబస్సులు ప్రవేశపెట్టకపోవడంవల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఈయూ జిల్లా కార్యదర్శి పీయస్ ఖాన్, జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామాంజనేయులు, నాయకులు కొండయ్య, రామకృష్ణ, భాస్కర్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, ఓబులరత్నం, పీఎస్‌పీ ఖాన్, కల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి చెస్ పోటీలకు ఎంపిక


ఎంపికైన విద్యార్థులు

తాడిపత్రి, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): పట్టణ సమీపంలోని ఇండియన్ పబ్లిక్‌స్కూల్ చెందిన విద్యార్థులు వెంకట శ్రీచేతన్‌రెడ్డి, అనిమి అస్మిత జాతీయ చెస్ పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి తెలిపారు. ఈనెల 7, 8, 9తేదీలలో పార్వతీపురం మన్యం జిల్లాలో స్కూల్‌గేమ్ ఫెడరేషన్ చెస్ పోటీలు నిర్వహించారని వివరించారు. ఈ పోటీల్లో ఇండియన్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన విద్యార్థి అండర్-14 బాలుర విభాగంలో వెంకట శ్రీచేతన్‌రెడ్డి ప్రతిభ చూపి జాతీయ స్థాయికి ఎంపికయ్యారన్నారు. అండర్-17 బాలికల విభాగంలో అనిమి అస్మిత మంచి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికయిందన్నారు. త్రిపుర, జార్ఖండ్ రాష్ట్రాల్లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆమె తెలిపారు. వీరిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

క్రికెట్ పోటీలకు..


అమూల్య

గుంతకల్లుటౌన్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండ్ ఇయర్ చదువుతున్న బట్నపాడు అమూల్య జాతీయ స్థాయి అండర్-19 క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ సాలాబాయి ఆదివారం తెలిపారు. ఈనెల 6, 7తేదీలలో శ్రీకాకుళంలో రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-19 క్రికెట్ పోటీలు జరిగాయి. జిల్లా జట్టు తరఫున అమూల్య పాల్గొంది. ఈ పోటీల్లో అనంతపురం జట్టు మొదటి స్థానంలో నిలచింది. వికెట్ కీపర్‌గా అమూల్య అద్భుత ప్రదర్శన కనబరిచిందన్నారు. దీంతో జాతీయ స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-19 క్రికెట్ పోటీలకు ఎంపికయింది. డిసెంబరులో మధ్యప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-19 క్రికెట్‌లో ఆంధ్రజట్టు తరఫున అమూల్య పోటీలో పాల్గొంటుందన్నారు.

జాతీయ స్థాయి శిబిరానికి..


అర్షియా

తాడిపత్రి, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): పులివెందులలో ఆదివారం నిర్వహించిన కబడ్డీ సబ్‌జూనియర్ సెలక్షన్ పోటీల్లో స్థానిక సంజీవనగర్ మూడో రోడ్డులోని శ్రీసాయిచైతన్య స్కూల్ విద్యార్థి అర్షియా ప్రతిభ చాటింది. దీంతో ఆమె జాతీయస్థాయి క్యాంప్‌నకు ఎంపికైనట్లు కోచ్ లక్ష్మీనరసింహ తెలిపారు.

ఏకగ్రీవంగా ఎన్నిక


నూతన కమిటీ

అనంతపురం న్యూటౌన్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): శ్రీసత్యసాయి జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ల అసోసియేషన్ ఎన్నిక ఆదివారం స్థానిక ఎస్ఈ సర్కిల్ కార్యాలయంలోని సమావేశ భవనంలో నిర్వహించారు. ఈ ఎన్నికకు రాష్ట్ర అధ్యక్షుడు సంగీతరావు హాజరయ్యారు. నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా మధుప్రకాష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడిగా వెంకటేశులు, ఉపాధ్యక్షులుగా విజయశేఖర్, ప్రధాన కార్యదర్శిగా ఇసాక్ జమాల్‌బాషా, కోశాధికారిగా రాజేంద్రప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఓబుళదాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జ్యువెలరీ అసోసియేషన్..


ఎంపికైన కమిటీ

కళ్యాణదుర్గం, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): అనంతపురం జిల్లా జ్యువెలరీ అసోసియేషన్ నూతన కమిటీని ఎంపిక చేశారు. ఆదివారం స్థానిక పాతూరులో ఉన్న అసోసియేషన్ కార్యాలయంలో నూతన కమిటీ సభ్యులను ప్రకటించారు. గౌరవాధ్యక్షుడిగా శివప్రసాద్, అధ్యక్షుడిగా గొంది జనార్దన్ గుప్తా, ప్రధాన కార్యదర్శిగా జయం విశ్వనాథ్, కోశాధికారిగా అనిల్ అగర్వాల్, సహాయ కార్యదర్శిగా బద్రీనాథ్, ఉపాధ్యక్షులుగా సయ్యద్ ఇలియాస్, టీవీ సురేష్ బాబు, రంగాచారి, సోమశేఖర్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలోని బంగారు వ్యాపారుల సమస్యల పరిష్కారానికి అసోసియేషన్ కృషి చేస్తుందని అన్నారు. మిగతా కమిటీ సభ్యులను నియమించుకుని ముందుకు వెళ్తామని తెలిపారు.

జయహో..



మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్, మ్యాంచో ఫెర్రర్‌ను సన్మానిస్తున్న మంత్రులు అనగాని, సవిత, ఎమ్మెల్యే దగ్గుపాటి

(5వ పేజీ తరువాయి)

మంత్రి సవిత, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, అనంతపురం అర్బన్, పుట్టపర్తి ఎమ్మెల్యేలు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, పల్లె సింధూరారెడ్డి, కలెక్టర్ ఆనంద్, ఏపీ రాష్ట్ర రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు, బ్యాడ్మింటన్ స్టార్ కిడాంబి శ్రీకాంత్ పాల్గొన్నారు. క్రీడాపోటీలు విజయవంతంగా నిర్వహించడం హర్షణీయమన్నారు. ప్రభుత్వం, ఆర్డీటీ సహకారం మరువలేనిదన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్‌ను ఘనంగా సత్కరించారు. బాణసంచా పేలుళ్లతో ముగింపు ఉత్సవాలు అట్టహాసంగా నిర్వహించారు.


షటిల్ ఆడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్, కలెక్టర్ ఆనంద్

ఓవరాల్ చాంపియన్‌గా అనంతపురం

రాష్ట్ర స్థాయి రెవెన్యూ క్రీడోత్సవాల్లో 38 పాయింట్లతో అనంతపురం ఓవరాల్ చాంపియన్‌గా అవలరించింది. 37పాయింట్లతో విశాఖపట్నం, 30 పాయింట్లతో కాకినాడ వరుసగా ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. క్రికెట్‌లో అనంతపురం చాంపియన్‌గా అవతరించింది. కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, ఆర్డీఓ మలోల, ఎఫ్ఎస్ఓ రామకృష్ణారెడ్డి, ఏపీ రెవెన్యూ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వెంకట రాజేష్, ఇరు జిల్లాల అధ్యక్షులు దివాకర్ రావు, మధునాయక్, ఆర్డీఓలు కేశవనాయుడు, విశ్వనాథ్‌చౌదరి, వసంతబాబు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జునుడు, ఆనంద్, రామ్మోహన్, తాహసీల్దార్లు పాల్గొన్నారు.


బ్యాటింగ్ చేస్తున్న మంత్రి సవిత

అంతుచిక్కని రహస్యం..!

తుంగభద్ర కాలువలో మృతదేహాలు

వరుసగా మూడు కొట్టుకొచ్చిన వైనం..

పట్టించుకోని పోలీసులు

బొమ్మనహాళ్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): తుంగభద్ర కాలువ ఇప్పుడు భయానకంగా మారింది. రెండు రోజుల్లో మూడు శవాలు తేలిపోవడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. బొమ్మనహాళ్ హెచ్చెల్సీ సెక్షన్ పరిధిలోని 116, 11 కిలో మీటర్ల వద్ద శనివారం రెండు మృతుదేహాలు బయటపడగా.. ఆదివారం మరో శవం తేలింది. కాళ్లకు తాళ్లు కట్టేసి ఉండటంతో మరింత మిస్టరీగా మారింది. వరుస సంఘటనలు జరుగుతున్నా పోలీసుల్లో కదలిక లేదు. బొమ్మనహాళ్, డి. హీరేహాళ్ పోలీసులు నిర్లక్ష్య దోరణి ప్రదర్శిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఈ శవాలు కర్ణాటక నుంచి వచ్చాయా.. ఆంధ్ర ప్రాంతానికి చెందినవేనా అని తేల్చాల్సి ఉంది. కాలువలో రోజుకొక శవం పుట్టుకొస్తుండడంతో స్థానికులు, రైతులు ఆందోళన చెందుతున్నారు. శవాలను తాళ్లతో కట్టేయడం చూస్తే పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. హత్యలా.. ఆత్మహత్యలా..? పోలీసులే నిర్ధారించాలి. తుంగభద్ర కాలువ పరిసర గ్రామాల్లో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఒకే ప్రాంతంలో వరుసగా మూడు మృతదేహాలు తేలిపోవడం మిస్టరీగా ఉందని చర్చించుకుంటున్నారు.

పనితీరే కొలమానం..!

టీచర్ నుంచి డీఈఓ వరకు కేపీఐ విధానం

పిల్లల సామర్థ్యాల పెంపునకు కసరత్తు

ప్రగతి ఆధారంగా పాయింట్లు

త్వరలో మార్గదర్శకాలు

విద్యాశాఖాధికారులు, టీచర్లలో టెన్షన్



అనంతపురం విద్య, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): విద్యారంగ అభివృద్ధికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాయి. ఇందుకోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి నాణ్యమైన విద్యను అందించడానికి ప్రయత్నిస్తున్నాయి. ఇంత ఖర్చుపెడుతున్నా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లల్లో ఇప్పటికీ అనుకున్న మేరకు సామర్థ్యాలు ఉండడంలేదు. చాలా మంది విద్యార్థులకు గుణింతాలు, చదవడం, రాయడం రావడంలేదని కేంద్రం చేయించిన సర్వేలో వెల్లడైనట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో విద్యాశాఖ అధికారులు, టీచర్లలో మరింత బాధ్యత పెంచడానికి ఆ శాఖ కమిషనర్ అడుగులు వేస్తున్నారు. ఇందుకోసం ఇప్పటి అన్ని శాఖల పనితీరుకు అమలు చేస్తున్న కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్(కేపీఐ) విధానాన్ని విద్యాశాఖకు ప్రత్యేకంగా తీసుకొస్తున్నారు. ఈ విధానంతో డీఈఓ నుంచి డిప్యూటీ డీఈఓలు, ఎంఈఓలు, హెచ్‌ఎంలు, టీచర్లకు కేడర్ల వారీగా లక్ష్యం నిర్ణయించి.. అందులో సాధించిన ప్రగతి గురించి ఆరాతీస్తారు. వాటి ఆధారంగా పాయింట్లు కేటాయిస్తారు.

డీఈఓ, డిప్యూటీ డీఈఓలు, ఎంఈఓలకు ఇలా...

పాఠశాలల పర్యవేక్షణలో విద్యాశాఖ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఒకవేళ తనిఖీలకు వెళ్లినా తూతూ మంత్రంగా వ్యవహరించి వస్తున్నారనే ప్రచారం ఉంది. దీంతో విద్యాశాఖ కమిషనర్ ఇక నుంచి అధికారులకు పూర్తి బాధ్యతలు అప్పగిస్తున్నారు. డీఈఓ, డిప్యూటీ డీఈఓలు, ఎంఈఓలు రోజూ పాఠశాలలను తనిఖీ చేయాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చారు. ఏ పాఠశాలకు వెళ్లారు.. అక్కడ ఏమేమి పరిశీలించారు.. నిర్దేశించిన లక్ష్యాలు అక్కడ ఉన్నాయా.. టీచర్ల పనితీరు, పిల్లల సామర్థ్యాలు తదితర వాటిని రికార్డుల్లో నమోదు చేయాలి. తర్వాత వారికి సమయం ఇవ్వాలి. ఆ సమయం తర్వాత ఆ పాఠశాలకు వెళ్లి మళ్లీ పరిశీలించాలి. అప్పటికి ఇచ్చిన లక్ష్యం సాధించారా.. పాఠశాల పరిస్థితి అలాగే ఉందా తదితర అంశాలను పరిశీలించాలి. వీటన్నింటిని డీఈఓ, డిప్యూటీ డీఈఓలు, ఎంఈఓలు పక్కాగా నమోదు చేసి పంపాలి. అపుడు ఈ అధికారుల పనితీరుకు రాష్ట్ర విద్యాశాఖ కేపీఐ కింద పాయింట్లను కేటాయిస్తుంది.

విద్యార్థుల సామర్థ్యాలే హెచ్‌ఎం, టీచర్లకు ప్రామాణికం

ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు ఆ పాఠశాల నిర్వహణ, విద్యార్థుల సామర్థ్యాలనే ప్రామాణికంగా తీసుకుంటారు. హెచ్‌ఎం.. అకడమిక్ మేరకు బోధన చేయిస్తున్నారా.. వారానికి ఐదు పీరియడ్లు పాఠాలు చెబుతున్నారా.. పాఠశాలకు వచ్చిన నిధులు నిబంధనల మేరకు సక్రమంగా వినియోగించారా.. అక్కడి వాతావరణం ఆహ్లాదకరంగా ఉందా.. అని పరిశీలించి పాయింట్లు ఇస్తారు. టీచర్లకు.. ప్రాథమిక స్థాయిలో పిల్లలకు అ,ఆలు, ఎక్కాలు, రెండెంకల పదాలు, చదవడం, రాయడం వంటివి వస్తున్నాయా లేదా అని పరిశీలిస్తారు. ఉన్నత పాఠశాల స్థాయిలో.. 6 నుంచి 10వ తరగతి వరకు గుణింతాలు వస్తున్నాయా.. ఇంగ్లీష్ చదవడం.. ఆయా సబ్జెక్టుల్లో వారి సామర్థ్యాలు ఏ స్థాయిలో ఉన్నాయో పరిగణలోకి తీసుకొని కేపీఐ పాయింట్లు కేటాయిస్తారు.

లీప్ యాప్‌లో నమోదు చేయాల్సిందే..

విద్యార్థుల సామర్థ్యాలను ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, సబ్జెక్టు టీచర్లే లీప్ యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. సబ్జెక్టుల వారిగా టీచర్లు పిల్లల ప్రగతి నివేదికలను వారి సెల్‌ఫోన్ నుంచే నమోదు చేయాలి. దీని ఆధారంగా ఆ స్కూల్ హెచ్‌ఎం, టీచర్లకు కేపీఐ పాయింట్లు కేటాయిస్తారు. ఈ పాయింట్ల ఆధారంగా డీఈఓ, డిప్యూటీ డీఈఓలు, ఎంఈఓలు, ఆయా స్కూల్ హెచ్‌ఎంలు, టీచర్లకు బదిలీలు, పాలనా పరంగా ప్రాధాన్యతలు ఇచ్చే అవకాశం భవిష్యత్తులో ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. దీంతో విద్యాశాఖ అధికారులు, ఎంఈఓలు, హెచ్‌ఎంలు, టీచర్లలో టెన్షన్ మొదలయింది.

కేపీఐ మార్గదర్శకాలు రావాల్సి ఉంది



పనితీరు ఆధారంగా పాయింట్లు నిర్ణయిస్తున్న విషయం వాస్తవమే. దీనివల్ల బాధ్యత పెరిగి మెరుగ్గా పనిచేయడానికి అవకాశం ఉంటుంది. ఇప్పటికే కమిషనర్ కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్(కేపీఐ) పెడుతున్నట్లు కాన్ఫరెన్స్‌లో చెప్పారు. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలు రావాల్సి ఉంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లాలో ముందుకు సాగుతాం.

-ప్రసాద్‌బాబు, డీఈఓ, అనంతపురం

అంతర్ జిల్లాల జూడో చాంపియన్ 'అనంతపురం'

అండర్-17 బాల, బాలికల విభాగాల్లో విజేతలుగా ఆవిర్భావం

సర్పవరం జంక్షన్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): అంతర్ జిల్లాల జూడో చాంపియన్లుగా అనంతపురం జిల్లాకు చెందిన బాల, బాలికల జట్లు నిలిచాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) జూడో చాంపియన్‌షిప్ అండర్-17 పోటీలు రెండు రోజులుగా కాకినాడ డీఎస్‌ఏ మైదానంలో హోరాహోరీగా సాగాయి. ఫైనల్ పోటీలు ఆదివారం కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం వాకలపూడి హైస్కూలు క్రీడా ప్రాంగణంలో రసవత్తరంగా జరిగాయి. బాల, బాలికల విభాగాల్లో అనంతపురం జట్లు ఓవరాల్ చాంపియన్లుగా నిలిచాయి. విజేతలకు కాకినాడ జిల్లా క్రీడాభివృద్ధి అధికారి సతీష్, కాకినాడ రూరల్ ఎంఈవో-1 తుమ్మల సత్యరంగారావు, ఎంఈవో-2 శ్రీనివాస్‌కుమార్, జూడో సంఘ జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాస్ బహుమతులను ప్రదానం చేశారు. బాలుర విభాగంలో కృష్ణా (ద్వితీయ), కర్నూలు (తృతీయ), బాలికల విభాగంలో చిత్తూరు (ద్వితీయ), గుంటూరు (తృతీయ) స్థానాల్లో నిలిచాయి. ఆయా జిల్లాల జట్ల క్రీడాకారులకు కూడా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రటరీ కె.శ్రీనివాస్, పీఈటీల సంఘ కార్యదర్శి వి.మాచరిరావు, కోశాధికారి కె.నాగలింగేశ్వరరావు, రాష్ట్ర పరిశీలకుడు ప్రతాపరెడ్డి, రవిరాజు, గిరి, ప్రసాదరెడ్డి, మూర్తి, శ్రీహరిరాజు తదితరులు పాల్గొన్నారు.



అంతర్ జిల్లాల జూడో చాంపియన్లుగా నిలిచిన అనంతపురం బాలికల, బాలుర జట్లు

గూండాల్లా వ్యవహరిస్తే చర్యలు

వైసీపీ నేతలపై టీడీపీ జిల్లా అధ్యక్షుడి ఆగ్రహం

బాధిత నాయకులకు పరామర్శ


బాధితుడిని పరామర్శిస్తున్న జిల్లా అధ్యక్షుడు, నేతలు

అనంతపురం క్రైం, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): వైసీపీ నాయకులు అధికారం పోయినా... ఇంకా గూండాల్లా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్ హెచ్చరించారు. నార్పల మండలంలో వైసీపీ నేతల దాడిలో తీవ్రంగా గాయపడిన టీడీపీ నాయకుడు, వారి కుటుంబీకులను ఆయన పరామర్శించారు. నాయనపల్లి మాజీ సర్పంచ్ ఓబులమ్మ కుమారుడు వెంకటరాముడు మీద వైసీపీ నాయకులు భూ వివాదంలో దాడి చేసి గాయపర్చారు. దీంతో అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న వెంకటరాముడు, వారి కుటుంబీలను వెంకటశివుడు యాదవ్‌తో పాటు టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు ప్రభుత్వాసుపత్రికి వెళ్లి పరామర్శించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను కోరారు. టీడీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం వెంకటశివుడు యాదవ్ మాట్లాడుతూ.. వైసీపీ గూండాలు టీడీపీ నేత, వారి కుటుంబీకులపై దాడి చేయడం దారుణం అన్నారు. వైసీపీ నాయకులు ఇలాగే వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు కుళ్లాయప్ప, ఎర్రినాగప్ప, నారాయణస్వామి, రాజు, లక్ష్మీనారాయణ, వెంకటేష్, గంగాధర్ నాయుడు, నగేష్, ఆదినారాయణ, శంకర్, నాగరాజు, నార్పల నాయకులు పాల్గొన్నారు.

ధర్మవరంలో డ్రైవర్ హత్య

ధర్మవరం, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వైఎస్ఆర్ కాలనీలో ఓ డ్రైవర్ హత్యకు గురయ్యాడు. టూటౌన్ సీఐ రెడ్డప్ప తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని వైఎస్ఆర్ కాలనీకి చెందిన షేక్ మాలిన్‌బాషా(40) డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఆయన బోయ కులస్థురాలైన రాధ అలియాస్ బేగంను 14 ఏళ్ల క్రితం వివాహం చేసుకున్నాడు. మాలిన్‌బాషా తన భార్యకు వేరేవారితో వివాహేతర సంబంధం ఉందన్న అనుమానం పెంచుకుని మద్యం సేవించి తరచూ గొడవపడేవాడు. ఈ క్రమంలో ఆదివారం రాధ పట్టణంలోని తన పుట్టినింటికి వెళ్లి సమస్యను కుటుంబ సభ్యులకు తెలిపింది. ఆమె సోదరుడు రామచంద్ర, మరికొందరు వచ్చి వైఎస్ఆర్ కాలనీలో ఇంటి వద్ద ఉన్న మాలిన్‌బాషాను కట్టెలతో దాడి చేసి అక్కడే ఉన్న పూలకుండితో తలపై బాదారు. దీంతో మాలిన్‌బాషా అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికుల సమాచారం మేరకు సీఐ రెడ్డప్ప వెంటనే సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని హత్యకు గల కారణాలను తెలుసుకున్నారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుడికి భార్యతోపాటు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. దాడి చేసిన వారు పరారీలో ఉన్నట్టు సమాచారం.

గుండెపోటుతో రైలులో ప్రయాణికుడి మృతి


రాకేష్ (ఫైల్)

గుంతకల్లుటౌన్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): ముంబై-చెన్నై ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్ రైలులో ఎస్-1బోగిలో ప్రయాణిస్తున్న మాచర్ల రాకేష్(44) అనే ప్రయాణికుడు ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడి భార్య, జీఆర్పీ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మహారాష్ట్రలోని షోలాపూర్‌కు చెందిన మాచర్ల రాకేష్, అతడి భార్య విద్య, కుమార్తె ఇతర కుటుంబ సభ్యులతో కలసి తిరుపతి వెళ్లేందుకు ట్రైన్ నెంబర్ 22159 ముంబై- చెన్నై ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్ రైలులో శనివారం రాత్రి బయలుదేరారు. రైలు డోండ్ రైల్వే స్టేషన్ సమీపంలో రాగానే రాకేష్ గుండెలో నొప్పి వస్తోందని భార్యకు చెప్పాడు. ఇక్కడ దిగిపోదామని భార్య చెప్పినా రాకేష్ వారించాడు. రాయచూరు స్టేషన్‌వద్ద రాగానే ఛాతిలో నొప్పి ఎక్కువయింది. విషయాన్ని టీసీకి చెప్పినా ఆపడానికి అవకాశం లేదన్నారు. రైలు గుంతకల్లు స్టేషన్‌కు చేరుకోగానే రైల్వే ఆసుపత్రి వైద్యులు వచ్చి పరిశీలించారు. అతడు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జీఆర్పీ ఎస్ఐ చంద్ర కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మైనార్టీ వెల్ఫేర్ డేను జయప్రదం చేయండి

అనంతపురం విద్య, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఈనెల 11న మైనార్టీ వెల్ఫేర్ డే, నేషనల్ ఎడ్యుకేషన్ డే నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ డీడీ రామసుబ్బారెడ్డి ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఆరోజు ఉదయం 9 గంటలకు టవర్‌క్లాక్ సమీపంలో ఉన్న మౌలానా అబుల్ కలామ్ అజాద్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తామని తెలిపారు. కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగే ఈ వేడుకలకు ప్రజాప్రతినిధులు, ముస్లిం మతపెద్దలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని రామసుబ్బారెడ్డి కోరారు.

పోలీసుల అదుపులో గంజాయి విక్రేతలు..?

ముదిగుబ్బ, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): గంజాయి విక్రేతలు పది మందిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆదివారం అనంతపురం వైపు నుంచి వస్తున్న వాహనాల తనిఖీల్లో భాగంగా గంజాయి తరలిస్తున్న ముదిగుబ్బకు చెందిన పది మంది విక్రేతలను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది. గంజాయి ఎంత ఉంది, విక్రేతలు ఇంకా ఎవరెవరు ఉన్నారు అనే కోణంలో పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నారు. రెండు సంవత్సరాల క్రితం కూడా ముదిగుబ్బ రైల్వే స్టేషన్ సమీపంలో పెద్ద మొత్తంలో గంజాయిని పోలీసులు పట్టుకున్నారు.



మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్‌క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్‌డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ.సంప్ర॥7382114647
AJA- 257552

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మించబడిన /క్లెయిమ్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏపీటీ



ముగిసిన కురాషా పోటీలు



రాష్ట్రస్థాయి కురాషా పోటీల్లో విజేతలు..

అనంతపురం క్లాక్‌టవర్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా రాప్తాడు సమీపంలోని ఓ ప్రైవేట్ స్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్న 69వ ఏపీ ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి అండర్-14, 17, 19 కురాషా చాంపియన్‌షిప్ పోటీలు ఆదివారం ముగిశాయి. అండర్-14 బాలుర విభాగంలో పిలిప్, యూసఫ్, జస్వంత్, గిరిబాబు, సుజిత్‌కుమార్, శశికాంత్‌రెడ్డి, జతిన్ వెంకట్, చరణ్‌తేజ్ విజేతలుగా నిలిచారు. అండర్-17లో వరుణ్‌కుమార్, తేజ, దేవదర్శన్‌రెడ్డి, యోగీశ్వర్‌రెడ్డి, మణికంఠ, ఫయాజ్, ధృవారెడ్డి, దీపుసింగ్ గెలుపొందారు. అండర్-17 బాలికల విభాగంలో లావణ్య, వరలక్ష్మి, గోపిక, చందన, లోకేశ్వరి, పూజిత, భవ్య, లాక్షణ్యారెడ్డిలు గెలిచారు. అండర్-19 బాలురలో నవీన్, మనోహర్, వివేకానంద, అశోక్, మౌలాలి, దినేష్‌కుమార్, పూజిత్‌రాజ్, చరణ్‌లు విజేతలుగా నిలిచారు. అండర్-19 బాలికల్లో ప్రణతి, రక్షిత, మనీషా, నిర్మలజ్యోతి, ఝాన్సీలక్ష్మి, సాయిలిఖిత, హృదయ గెలుపొందారు. డిప్యూటీ డీఈఓ మల్లారెడ్డి, పాఠశాల కరెస్పాండెంట్ భరత్ హాజరై విజేతలను అభినందించారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ కార్యదర్శులు పీడీలు పాల్గొన్నారు.

సుదర్శన చక్రం వితరణ

అనంతపురం టౌన్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): కార్తీక మాసాన్ని పురస్కరించుకుని శారదానగర్‌లోని శివబాలయోగి ఆశ్రమానికి సాయిట్రస్టు నిర్వాహకులు సుదర్శన చక్రంను వితరణ చేశారు. ఆశ్రమ కమిటీ అధ్యక్షుడు జూటూరు అరవింద్‌ను సాయిట్రస్టు అధ్యక్షుడు విజయసాయికుమార్ ఆదివారం సాయంత్రం కలిసి రూ.25వేలు విలువ చేసే ఆళ్వారుల సుదర్శన చక్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆశ్రమ కార్యవర్గం, భక్తులు పాల్గొన్నారు.

టీడీపీ, వైసీపీ కార్యకర్తల ఘర్షణ

నార్పల, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని నాయనపల్లిలో భూవివాదానికి సంబంధించి టీడీపీ, వైసీపీ కార్యకర్తల మధ్య జరిగిన ఘర్షణ జరిగింది. ఇందులో పరస్పరం దాడులు చేసుకోగా.. ఇరుపార్టీలకు చెందిన ముగ్గురు గాయపడ్డారు. నాయనపల్లి ఆర్డీటీ పాఠశాల పక్కనే ఆర్డీటీకి చెందిన స్థలం ఉంది. అందులో టీడీపీ నాయకుడు ఓబులేసు పశువుల పాక వేయడానికి ప్రయత్నిస్తున్నాడంటూ పలువురు వైసీపీ కార్యకర్తలు గొడవకు దిగారు. ఈ క్రమంలో మాటామాటా పెరిగి ఇరువర్గాల వారు ఘర్షణ పడి రాళ్లతో పరస్పరం దాడులు చేసుకున్నారు. ఇందులో రెండు పార్టీలకు చెందిన ముగ్గురు గాయపడ్డారు. గాయపడిన వారిని పోలీసులు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైసీపీ కార్యకర్తలను ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త శైలజానాథ్ పరామర్శించారు. టీడీపీ కార్యకర్తను పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు పరామర్శించారు.

'అనంత' అక్రమాస్తులపై విచారణ చేయించండి

అనంతపురంక్రైం, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అక్రమాస్తులపై విచారణ జరిపించాలంటూ అనంతపురం అర్బన్ టీడీపీ నాయకులు కోరారు. ఈ మేరకు స్థానిక ఆర్డీటీ స్టేడియం వద్ద ఆదివారం వారు రాష్ట్ర రెవెన్యూమంత్రి అనగాని సత్యప్రసాద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. తెలుగుయువత జిల్లా ప్రధానకార్యదర్శి సుధాకర్ యాదవ్, రాష్ట్ర అధికారప్రతినిధి లక్ష్మీనరసింహ, టీడీపీ మైనార్టీ సెల్ అధికారప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగుమహిళ అధికార ప్రతినిధి సంగా తేజస్విని, టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్‌కుమార్, మాజీ కార్పొరేటర్ సరళ తదితరులు పాల్గొన్నారు.

27 నుంచి రైతుసంఘం జిల్లా మహాసభలు

అనంతపురం టౌన్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): ఏపీ రైతుసంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 27, 28వ తేదీల్లో గార్లదిన్నెలో సంఘం జిల్లా 13వ మహాసభలు జరగనున్నాయని, విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. నగరంలోని సంఘం కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మహాసభలకు రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు రాంభూపాల్ ముఖ్యఅతిథులుగా హాజరవనున్నట్లు తెలిపారు. జిల్లాలోని రైతాంగ సమస్యలపై ఈ మహాసభల్లో తీర్మానాలు చేసి ఆమోదించనున్నట్లు చెప్పారు. రైతుసంఘం నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. సంఘం జిల్లా అధ్యక్షుడు తరిమెల నాగరాజు, ఉపాధ్యక్షులు శివారెడ్డి, బీహెచ్ రాయుడు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రాజీవ్ చిల్డ్రన్స్ పార్కులో శ్రమదానం

అనంతపురం క్లాక్‌టవర్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు చేపట్టిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర స్ఫూర్తితో స్థానిక హౌసింగ్‌బోర్డు కాలనీలో ఉన్న రాజీవ్ చిల్డ్రన్స్ పార్కులో స్థానికులు ఆదివారం శ్రమదానం చేపట్టారు. ఈ సందర్భంగా పిచ్చిమొక్కలు, చెత్త తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. పార్కు అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు లింగం నాయుడు, గౌరవాధ్యక్షుడు తిరుమలరెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంపై కేసు నమోదు

అనంతపురంక్రైం, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదానికి కారణమైన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలంటూ బాధితులు అనంతపురం రూరల్ పోలీసు స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. కంబదూరు మండలం పాళ్లూరు పంచాయతీలోని కొత్తమిద్దెల గ్రామానికి చెందిన రామ్‌చరణ్ గతనెల 23న తన సొంతూరు నుంచి బైక్‌పై అనంతపురానికి బయలుదేరాడు. అనంతపురం రూరల్ మండలంలోని కళ్యాణదుర్గం రోడ్డులో ఉన్న బీసీఆర్ దాస్ కాలనీ సమీపంలోకి రాగానే కారు ఢీకొంది. గాయపడిన రామ్‌చరను నగరంలోని కుమార్ ఆసుపత్రిలో చేర్పించగా... కుడి కాలు మోకాలు కింద భాగం తొలగించారు. బాధితుడు తండ్రి రమేష్ కారుతో ఢీకొట్టిన లింగరాజు అనే వ్యక్తిపై ఫిర్యాదు చేయడంతో అనంతపురం రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

ప్రకృతి వ్యవసాయంలో సేవలకు గుర్తింపు

చెన్నేకొత్తపల్లి, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని బసంపల్లి గ్రామానికి చెందిన రైతు, ప్రకృతి వ్యవసాయ శిక్షకుడు అయిన తాడిమర్రి నాగరాజుకు బెంగళూరుకు చెందిన భారత వర్చువల్ యూనివర్సిటీ ఫర్ పీస్ అండ్ ఎడ్యుకేషన్ డాక్టరేట్ ప్రదానం చేసింది. ప్రకృతి వ్యవసాయాన్ని పాటిస్తూ ప్రోత్సాహం అందిస్తున్నందుకు గాను తన సేవలను గుర్తించి డాక్టరేట్‌కు ఎంపిక చేసినట్టు నాగరాజు తెలిపారు. బెంగళూరులోని భారత వర్చువల్ యూనివర్సిటీలో గత శనివారం నిర్వహించిన స్నాతకోత్సవంలో డీన్ టీఎంస్వామి చేతులమీదుగా డాక్టరేట్ పట్టా తీసుకోవడం జరిగిందన్నారు. 7ఎకరాల పొలంలో గత 15ఏళ్లగా ప్రకృతి వ్యవసాయం ద్వారా వివిధ రకాల పంటలను సాగుచేస్తున్నానన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు సంబంధించి పలువురు రైతులకు ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక శిక్షణ ఇస్తు ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. తాను చేస్తున్న కృషికి గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ తీసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. డాక్టరేట్ పొందిన నాగరాజును పలువురు రైతులు, గ్రామస్థులు అభినందించారు.



డాక్టరేట్ పొందిన నాగరాజును అభినందిస్తున్న రైతులు

వేధిస్తున్న విద్యుత్ లైన్‌మెన్ కొరత

● మండలంలో 8 మందికిగాను ఒకేఒక్కరు.. ● విద్యుత్ సమస్యలు తలెత్తినపుడు ఇబ్బంది పడుతున్న ప్రజలు



గార్లదిన్నె, నవంబరు9(ఆంధ్రజ్యోతి): మండలంలో విద్యుత్ లైన్‌మెన్ కొరత వేధిస్తోంది. దీంతో విద్యుత్ సమస్యలు తలెత్తినప్పుడు పట్టించుకునే వారు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల వ్యాప్తంగా వ్యవసాయానికి 30వేలు, ఇళ్లకు 15వేల చొప్పున విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. గార్లదిన్నె, యర్రగుంట్ల, మర్తాడు, కొప్పలకొండ, కల్లూరు గ్రామాల్లో విద్యుత్ సబ్‌స్టేషన్లు ఉన్నాయి. ఈ 5 సబ్‌స్టేషన్ల పరిధిలో 8 మంది లైన్‌మెన్లు ఉండాల్సి ఉంది. అయితే కల్లూరు సబ్‌స్టేషన్ పరిధిలో మాత్రమే ఒకే ఒక్క లైన్‌మెన్ ఉన్నారు. 8 మందికి గాను ఒక్కరే ఉండడంతో మండలంలో ఎక్కడైనా విద్యుత్ సమస్య తలెత్తినప్పుడు అతను వెళ్లి బాగు చేసేందుకు వీలు పడడం లేదు. కల్లూరు పరిసర ప్రాంతాల్లో వేరుశనగ మిల్లులు, రైస్‌మిల్లులు, వేపనూనె మిల్లులు ఇలా వివిధ పరిశ్రమలు చాలానే ఉన్నాయి. దీంతో అక్కడి సబ్‌స్టేషన్ పరిధిలో తరచూ విద్యుత్ సమస్య ఏర్పడుతూ ఉంటుంది. ఉన్న ఆ ఒక్క లైన్‌మెన్‌కు అక్కడి సమస్యలు బాగు చేయడానికే తీరిక దొరకడం లేదు. ఇక మిగిలిన సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో ఎవరు బాగు చేస్తారని ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా గార్లదిన్నె, సంజీవపురం, యర్రగుంట్ల, పెనకచెర్ల, కమలాపురం, కొప్పలకొండ, ముకుందాపురం, మర్తాడు, బూదేడు, కృష్ణాపురం తదితర గ్రామాల్లో అత్యధికంగా చీనీ, దానిమ్మ, బొప్పాయి తదితర పంటలు సాగుచేస్తున్నారు. వాటికి నిత్యం సాగునీరు సరఫరా కావాల్సి ఉంది. అయితే లోఓల్టేజీ కారణంతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయినా... మరేదైనా విద్యుత్ సమస్య ఏర్పడినా రైతుల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయి. చేసేదిలేక కొన్ని చోట్ల రైతులే మరమ్మతులు చేస్తూ విద్యుత్ ప్రమాదాలకు గురై గాయపడిన సంఘటనలు ఉన్నాయి. ఇక గ్రామాల్లో గాలీవాన వచ్చినప్పుడు విద్యుత్ స్తంభాలు కూలినా.. వైర్లు తెగినా సరి చేసేవాళ్లు లేక ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారు. చాలా రోజుల వరకు విద్యుత్ లేకుండానే కాలం గడిపే పరిస్థితులు నెలకొంటున్నాయని పలువురు ఆవేదన చెందుతున్నారు. విధి లేని పరిస్థితిలో చివరకు విద్యుత్ అధికారులు మరమ్మతులు చేసేందుకు జూనియర్ లైన్‌మెన్లను పంపుతున్నారని చెబుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ ఉన్నతాధికారులు స్పందించి మండలంలోని అన్ని సబ్‌స్టేషన్ల పరిధిలోనూ సరిపడా లైన్‌మెన్లను నియమించాలని వారు కోరుతున్నారు.

లైన్‌మెన్ కొరత వాస్తవమే..



మండలంలో లైన్‌మెన్ల కొరత ఉన్నది వాస్తవమే. 8 మంది ఉండాల్సి ఉండగా కల్లూరు సబ్‌స్టేషన్ పరిధిలో మాత్రమే ఒక్క లైన్‌మెన్ ఉన్నారు. చేసేదిలేక జూనియర్ లైన్‌మెన్లతో పనులు చేయిస్తున్నాం. లైన్‌మెన్ల కొరతపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. మండలంలో వ్యవసాయతోటలకు, ఇళ్లకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా తగిన చర్యలు తీసుకుంటున్నాం.

-విద్యుత్ ఏఈ, విజయ్‌కుమార్

శ్మశానవాటిక దారికి అడ్డుగా బండరాళ్లు

● పాపంపేటలో స్థానికుల దుశ్చర్య ● తొలగింపజేసిన టీడీపీ, సీపీఐ నాయకులు



శ్మశానవాటిక దారికి బండరాళ్లను అడ్డుగా వేసిన దృశ్యం



తొలగించిన తరువాత దారి

అనంతపురంరూరల్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని పాపంపేట గ్రామంలో శ్మశానవాటికకు వెళ్లేదారికి కొందరు స్థానికులు అడ్డంగా బండరాళ్లు, ముళ్ల కంపలను పెట్టారు. విషయం తెలుసుకున్న టీడీపీ, సీపీఐ నాయకులు ఆదివారం అక్కడికి చేరుకుని వాటిని తొలగింప జేశారు. శ్మశానవాటికకు మృతదేహాలను ఎవరూ తీసుకెళ్లకుండా అక్కడి సమీపంలోని ఓ ఇంటి నిర్మాణదారుడితో పాటు మరో ఇంటి యజమాని దారికి రెండు చోట్ల బండరాళ్లు, ముళ్లకంపలను అడ్డంగా ఏర్పాటు చేశారు. రోడ్డును సైతం కొంత తవ్వేశారు. ఇదంతా జరిగి వారం రోజులు అయింది. విషయాన్ని తెలుసుకున్న టీడీపీ నాయకులు జరిగినదంతా పంచాయతీ అధికారులకు తెలిపారు. సమస్య పరిష్కారం కాకపోవడంతో ఆదివారం జడ్పీటీసీ మాజీ సభ్యుడు వేణుగోపాల్, టీడీపీ మండల మాజీ కన్వీనర్ లక్ష్మీనారాయణ, నాయకులు నాగభూషణం, బాబావలి, ఈడిగ సూరి, సీపీఐ నాయకులు కేశవరెడ్డి, రఘురామయ్య తదితరులు సంఘటనా స్థలి వద్దకు చేరుకున్నారు. సమస్యను పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈక్రమంలో నాయకులకు, బండరాళ్లు అడ్డుపెట్టిన స్థానికుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ దారిగుండా కాకుండా మరో దారి గుండా శ్మశానాకి వెళ్లాలంటూ స్థానికులు వాదించారు. తమ ఇళ్ల ముందు శవాలను తీసుకెళితే.. వాటి మీద చల్లే వాటిని మేము తొక్కుకుంటూ వెళ్లాలా అని ప్రశ్నించారు. మొదటి నుంచి శ్మశాన వాటికకు ఇదే దారిలోనే వెళుతున్నారని, ఇప్పుడు మీరు అడ్డు చెప్పడమేంటూ నాయకులు వారించారు. తర్వాత ఎక్స్‌కవేటర్‌ను రప్పించి బండరాళ్లను తొలగింపజేశారు. తవ్విన రోడ్డును పూడ్చి చదును చేయించారు. ఇదిలా ఉండగా శ్మశాన వాటిక దారికి గుండ్రాళ్లు అడ్డుపెట్టిన వారిలో ఓ మాజీ ఎంపీడీఓ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఉన్నతాధికారిగా పనిచేసిన ఆ వ్యక్తి ఇలా వ్యవహరించడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి.

ప్లాస్టిక్ రహిత అనంత కోసం..



చీరల బ్యాగులు పంపిణీ చేస్తున్న దగ్గుపాటి ఫౌండేషన్ చైర్‌పర్సన్ అశ్రిత, డిస్కవరీ అనిల్, భవాని రవికుమార్

అనంతపురం క్రైం, నవంబరు9(ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ రహిత అనంతపురం కోసం ప్రతిఒక్కరూ ముందుకు అడుగేయాలని దగ్గుపాటి ఫౌండేషన్ చైర్‌పర్సన్ దగ్గుపాటి అశ్రిత పిలుపునిచ్చారు. ఆదివారం దగ్గుపాటి ఫౌండేషన్, అనంతపురం డిస్కవరీ సంస్థ, మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పదివేల చీరల బ్యాగులు పంపిణీ చేశారు. దగ్గుపాటి అశ్రిత, డిస్కవరీ అనిల్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవాని రవికుమార్ చేతుల మీదుగా ప్రజలకు ఉచితంగా చీర బ్యాగులు పంపిణీ చేశారు. దగ్గుపాటి అశ్రిత మాట్లాడుతూ... ప్లాస్టిక్ మానవుల పాలిట అత్యంత ప్రమాదకారి అనీ, దీని వాడకాన్ని తగ్గించాలని కోరారు. ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. డిస్కవరీ అనిల్ మాట్లాడుతూ.. ఇప్పటివరకూ 51 వేల బ్యాగులు అందించామన్నారు. ఇళ్లలోని పాత చీరలతో ఇలాంటిని తయారు చేసుకోవచ్చన్నారు. రానున్న రోజుల్లో ప్లాస్టిక్ రహిత కప్పులను తయారుచేసి అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో దగ్గుపాటి ఫౌండేషన్ సభ్యులు బోయపాటి లావణ్య, కోనంకి స్నేహ, డిస్కవరీ అనంతపురం సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి అన్నప్రసాద వితరణ

అనంతపురం టౌన్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): స్థానిక మొదటిరోడ్డులోని కాశీవిశ్వేశ్వర కోదండ రామాలయంలో సోమవారం నుంచి డిసెంబరు 27వ తేదీ వరకు అయ్యప్పస్వామి అన్నవితరణ సంఘం ఆధ్వర్యంలో మాలధారులకు అన్నప్రసాద వితరణ చేపట్టనున్నట్లు ఆ సంఘం నిర్వాహకుడు గంగన లక్ష్మిరెడ్డి ఆదివారం ప్రకటనలో తెలిపారు. అన్ని స్వాముల మాలధారులు ఈ కార్యక్రమంలో పాల్గొని భిక్షను స్వీకరించాలని కోరారు.

ఢిల్లీ సదస్సులో ఏఎంసీ కమిషనర్

అనంతపురం క్లాక్‌టవర్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): ఢిల్లీలోని ఇండియా ఇన్‌ఫర్మేషన్ కన్వెన్షన్ సెంటర్ (ఐఐసీసీ)లో ఆదివారం జరిగిన జాతీయ సదస్సుకు అనంత నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి హాజరయ్యారు. అందులో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖా మంత్రి మనోహర్ కట్టర్ పాల్గొని పట్టణాభివృద్ధి కోసం నైపుణ్యాల పెంపు, సుపరిపాలన, వేస్ట్ మేనేజ్‌మెంట్, జీవనోపాధుల పెంపు తదితర అంశాలపై వివరించినట్లు కమిషనర్ పేర్కొన్నారు.

నేడు, రేపు హమాలీ యూనియన్ మహాసభలు

అనంతపురం టౌన్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): సీఐటీయూ అనుబంధ ఏపీ పౌర సరఫరాల సంస్థ హమాలీల ఐదో మహాసభలను ఈనెల 10, 11వ తేదీల్లో జిల్లా కేంద్రంలోని గణేనాయక్ భవన్‌లో నిర్వహించనున్నట్లు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్ తెలిపారు. గణేనాయక్ భవన్‌లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహాసభలకు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కామ్రేడ్ ఉమామహేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పౌరసరఫరాల హమాలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృత చర్చలు జరిపి పరిష్కారానికి తగిన నిర్ణయాలు తీసుకోవడమే లక్ష్యంగా మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పౌరసరఫరాల హమాలీలు పెద్దసంఖ్యలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్‌వీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

చెన్నేకొత్తపల్లి,నవంబరు 9(ఆంధ్రజ్యోతి):మండలంలోని వెల్దుర్తి గ్రామం నుంచి ఎర్రోనిపల్లి వరకు చేపట్టనున్న బీటీరోడ్డు నిర్మాణానికి టీడీపీ సీనియర్ నాయకుడు ఎల్. నారాయణచౌదరి ఆదివారం భూమి పూజ చేశారు. రోడ్డుఅధ్వానంగా ఉన్న పరిస్థితిని ఆయా గ్రామాల ప్రజలు ఇటీవల ఎమ్మెల్యే పరిటాల సునీత దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆమె బీటీ రోడ్డు మంజూరుకు చర్యలు తీసుకున్నారు. దాదాపు 10 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణానికి ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద రూ.3.34కోట్ల నిధులు మంజూరయ్యాయి. దీంతో రోడ్డునిర్మాణానికి భూమిపూజ చేశారు. పంచాయతీ రాజ్ డీఈ లక్ష్మీనారాయణ,జేఈ అబ్దుల్లా, బీసీసెల్ అధ్యక్షుడురంగయ్య, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దండు ఓబుళేశు పాల్గొన్నారు.

సామాజిక అంశాల పట్ల ఆసక్తి పెంచుకోవాలి

● విద్యార్థులకు సీనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి రాజశేఖర్ సూచన

అనంతపురం రూరల్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువు తో పాటు సామాజిక అంశాల పట్ల ఆసక్తి పెంచుకోవాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి రాజశేఖర్ సూచించారు. నగరంలోని విజయనగర లా కళాశాల ఆడిటోరియం లో గల మూట్ కోర్టు హాల్లో ఆదివారం ఆయన వివిధ ప్రాంతాల పాఠశాలల విద్యార్థులతో ముచ్చటించారు. సమస్యలకు పరిష్కారం కోసం కేసులు దాఖలు చేయలేని స్థితిలో ఉన్న పేద, బలహీన బడుగు వర్గాల వారికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉచిత న్యాయ సేవలు అందిస్తుందని తెలిపారు. నవంబరు 9వ తేదీని జాతీయస్థాయిలో న్యాయ సేవా దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. విద్యార్థులు ఇప్పటి నుంచే వీటిపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కర్నూలు జిల్లాకు చెందిన లక్ష్మీ ఇంగ్లిష్ మీడియం స్కూల్, అభిరామ్ ఉన్నత పాఠశాల, అనంతపురం పేస్ ఇంగ్లిష్ మీడియం, విశ్వభారతి ఇంగ్లిష్ మీడియం పాఠశాలలతోపాటు విజయనగర లా కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. లా కళాశాలలో భారత్ వికాస్ పరిషత్ తిరుపతి ప్రాంతీయ స్థాయి భారత్ కో జాన్ క్విజ్ పోటీల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులోనూ సీనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి రాజశేఖర్ పాల్గొని మాట్లాడారు. క్విజ్ పోటీలతో జ్ఞాపక శక్తి మెరుగుపడుతుందని, విద్యార్థులు ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. తర్వాత గెలుపొందిన విద్యార్థి బృందాలకు బహుమతులు ప్రదానం చేశారు. ఫైనల్ రౌండ్ విన్నర్లుగా అనంతపురం విశ్వభారతి ఇంగ్లిష్ మీడియం పాఠశాల విద్యార్థులు జూనియర్, సీనియర్ విభాగాల్లో ప్రథమస్థానంలో నిలిచి దక్షిణ భారత్ స్థాయి క్విజ్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీలు హైదరాబాద్‌లో జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో క్రియేటర్ క్రిష్ణ, క్విజ్ మాస్టర్లు జీఎల్ఎన్ ప్రసాద్, బీఎస్ ప్రణతి, భారత్ వికాస్ పరిషత్ అనంతపురం శాఖ అధ్యక్షుడు కోరాడ రామకృష్ణ, ఉపాధ్యక్షులు టీవీవీఎస్ సుబ్రమణ్యం, కోశాధికారి సుంకు వేణుగోపాల్, పూర్వ ప్రాంత అధ్యక్షుడు బాలసుబ్రమణ్యం, బీవీపీ కార్యదర్శి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి



క్విజ్ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులతో..

నేత్రపర్వంగా కోటి దీపోత్సవం



ప్రత్యేక అలంకరణలో అనంతేశ్వరస్వామి

అనంతపురం టౌన్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం శారదానగర్‌లోని శివబాల యోగి ఆశ్రమంలో కోటి దీపోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు అనంతేశ్వర స్వామికి భక్తుల చేతుల మీదుగా అన్నాభిషేకం నిర్వహించారు. సాయంత్రం ఆలయ ఆవరణలో శివలింగానికి ప్రత్యేకఅలంకరణలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను పల్లకిలో ఊరేగించారు. తర్వాత వందలాదిమంది భక్తులు కార్తీకదీపాలు వెలిగించి మొక్కులు చెల్లించారు. ఆలయకమిటీ అధ్యక్షుడు జూటూరు అరవింద్, ఉపాధ్యక్షుడు దేవరాజు, కార్యదర్శి మల్లికార్జున, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శబరి వరప్రసాద్ పాల్గొన్నారు.



కోటి దీపోత్సవంలో పాల్గొన్న భక్తులు

పంపనూరు ఆలయంలో ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

ఆత్మకూరు నవంబరు 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం కార్తీకమాస కోటి దీపోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఉదయమే స్వామి మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, పూజలు చేశారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామిని దర్శించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయకార్య నిర్వహణాధికారి బాబు, ప్రధాన అర్చకులు రాముస్వామి తదితరుల పాల్గొన్నారు.

స్వామిని దర్శించుకున్న అనంత అర్బన్ ఎమ్మెల్యే



స్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే దగ్గుపాటి, కుటుంబికులు

అనంతపురంక్రైం: పంపనూరు సుబ్రహ్మణ్యస్వామిని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. తొలుత వారికి అర్చకులు, అధికారులు ఆలయమర్యాదలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దర్శనం చేయించి పూజలు జరిపించారు. అలాగే మంజునాథ స్వామి, పార్వతీ దేవి దర్శనం కూడా చేయించి తీర్థ ప్రసాదాలు అందించారు. తర్వాత ఎమ్మెల్యే.. భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. అక్కడి గోశాలను సందర్శించారు.

ఘనంగా లక్ష దీపారాధన



ప్రత్యేక అలంకరణలో కోటంక సుబ్రహ్మణ్యేశ్వరస్వామి

గార్లదిన్నె, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోటంక సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం రాత్రి లక్ష దీపారాధన కార్యక్రమం కన్నులపండువగా జరిగింది. ప్రతి ఏడాది కార్తీక మాసాన్ని పురస్కరించుకుని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో లక్ష దీపారాధన నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా వేకువజామునే అర్చకులు స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, పూజలు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి దర్శించుకుని తీర్థ ప్రసాదాలు పొందారు. తర్వాత లక్ష దీపారాధన మహోత్సవం చేపట్టారు. మాజీ ఎంపీపీ ఉమామహేశ్వర జ్ఞాపకార్థం ఆయన కుమారుడు శ్రీవర్ధన్ అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ విశాలాక్షి, సర్పంచు మేడాపురం లక్ష్మి, భాస్కర్ ఫర్టిలైజర్ ఎండీ విజయ్‌భాస్కర్, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.





ఆలయం ముంగిట దీపాలు వెలిగిస్తున్న అర్చకుడు, ఆవరణలో భక్తులు

అట్టహాసంగా నారాయణ ప్రీమియర్ లీగ్



ప్రశంసాపత్రాలు పొందిన విద్యార్థులతో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

అనంతపురం విద్య, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): నగరంలోని ద్వారకా నగర్‌లో గల నారాయణ స్కూల్లో నారాయణ ప్రీమియర్ లీగ్ అట్టహాసంగా జరిగింది. చిన్నారులకు ఆటలు, పాటల పోటీలను నిర్వహించారు. పలువురు పిల్లలు పాల్గొని ఆడడం, పాడడం అందరినీ ఆకట్టుకుంది. ప్రతిభ చూపిన చిన్నారుకు ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందించి అభినందించారు. ఆ విద్యాసంస్థల క్లస్టర్ ప్రిన్సిపాల్ శ్రీధర్, ప్రిన్సిపాల్ అస్మాఖాన్, కోఆర్డినేటర్లు శ్రీనివాస్, సుధాసంధ్యా, జరీనా, ఏఓ రవీంద్ర, డీన్ సూర్యతేజ, సుజాత, ఉమాదేవి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నియామకం

అనంతపురం క్లాక్‌టవర్, నవంబరు9(ఆంధ్రజ్యోతి): వాల్మీకిబోయ సంఘం యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడుగా జింకల పోతన్న నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం ఆయన ప్రకటనలో తెలిపారు. తనకు అవకాశం కల్పించిన నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

రెగ్యులర్ తహసీల్దార్ లేక పాట్లు

● 11 నెలలుగా ఇబ్బందులు పడుతున్న రైతులు.. ● ప్రతి పనికీ డబ్బు డిమాండ్ చేస్తున్న రెవెన్యూ సిబ్బంది




ఖాళీగా ఉన్న తహసీల్దారు కుర్చీ, విడపనకల్లు తహసీల్దారు కార్యాలయం వద్ద భోజనం చేస్తున్న రాఘవేంద్ర, అతని తండ్రి

విడపనకల్లు, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): మండలానికి 11 నెలలుగా రెగ్యులర్ తహసీల్దారు లేక పోవటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పనులు జరగక.. నెలల తరబడి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. మూడు నెలల క్రితం గుంతకల్లు తహసీల్దారు రమాదేవిని విడపనకల్లు ఇన్‌చార్జిగా నియమించారు. కానీ ఆమె నెలలో ఒక్క రోజు కూడా విడపనకల్లు కార్యాలయానికి రాలేదు. మండల రైతులు సమస్యలపై విడపనకల్లు కార్యాలయానికి వచ్చినా ఇన్‌చార్జ్ తహసీల్దార్ అందుబాటులో లేకపోవడంతో నిరాశతో వెనుతిరుగుతున్నారు. మరికొందరు రైతులు ఏకంగా గుంతకల్లు తహసీల్దార్ కార్యాలయానికే వెళ్తున్నారు. ఆ కార్యాలయంలో ప్రతి ఫైల్‌కు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, డబ్బులు ఇవ్వకపోతే పనులు చేయడం లేదని రైతులు వాపోతున్నారు. వారికి డబ్బులు చెల్లించలేని రైతులు విడపనకల్లు కార్యాలయం చుట్టూ నెలల తరబడి తిరుగుతున్నారు.

● **సిబ్బంది చేతివాటం:** దీన్ని ఆసరాగా చేసుకొని కార్యాలయంలోని ఉద్యోగులు కొందరు దళారుల అవతారం ఎత్తారు. తామే గుంతకల్లు వెళ్లి.. ఫైల్‌పై సంతకాలు చేయించుకొని వస్తామంటూ డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. నెలలు గడుస్తున్నా.. సంతకాలు కాకపోవడంతో అనేక మంది.. సిబ్బంది డిమాండ్ చేసినంత డబ్బులు ఇచ్చి.. పనులు చేయించుకొంటున్నారు. డబ్బులు ఇవ్వకపోతే ఏ ఫైల్‌పైనా సంతకాలు కావడం లేదని రైతులు వాపోతున్నారు. దీనిపై డిప్యూటీ తహసీల్దారు చంద్రమోహన్‌రావును వివరణ కోరగా.. 'కులధ్రువీకరణ, ఇతర చిన్న చితకా వాటికి నేనే సంతకాలు చేసి పంపుతున్నాను. పెద్ద పెద్ద సమస్యలు మాత్రం గుంతకల్లుకు వెళ్లి చేయించుకుంటున్నా. మా సిబ్బంది కూడా ఫైల్స్ అన్ని అక్కడికే తీసుకెళ్లి చేయిస్తున్నారు. రైతులకు ఎవ్వరికి ఇబ్బందులు పెట్టడం లేదు. గుంతకల్లులో రైతులు ఏమి చేసుకుంటున్నారో మాకు తెలీదు. మా వద్దకు వచ్చిన పనులు చేసి పంపుతున్నాం.' అని తెలిపారు.



ఆరు నెలలుగా తిరుగుతున్నా

మాది పాల్తూరు. నాకు 1.5 ఎకరాల పొలముంది. దాన్ని ఆన్‌లైన్‌లో ఎక్కించాలని ఆరు నెలల క్రితం విడపనకల్లులో జరిగిన ప్రజసమస్యల పరిష్కార వేదికలో దరఖాస్తు చేసుకున్నా. రెవెన్యూ అధికారులు నేటికీ ఆ పని చేయలేదు. అప్పటి నుంచి నా తండ్రితో కలిసి విడపనకల్లు తహసీల్దారు కార్యాలయానికి చానా సార్లు వచ్చి వెళ్లాను. మా ఊరి నుంచి నేను.. మా నాన్న వచ్చి వెళ్లడానికి చార్జీలే రూ. 300 అవుతుంది. ఇక భోజనం చేస్తే మరో రూ. 140 అవుతుంది. ఆఫీస్‌లో అధికారులు ఉండటం లేదు. దీంతో సద్ది కట్టుకుని (క్యారియర్) వచ్చి ఆఫీస్ వద్దనే ఉదయం నుంచి ఉంటున్నాం.

- రాఘవేంద్ర, రైతు, పాల్తూరు

ఘనంగా కడ్లే గౌరమ్మ నిమజ్జనం




ఉరవకొండ, కోళగానహళ్లిలో కడ్లే గౌరమ్మ ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

ఉరవకొండ, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): పట్టణంలో కడ్లేగౌరమ్మ ఉత్సవాలలో భాగంగా ఆదివారం నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారిని వీధుల్లో ఊరేగించారు. మహిళలు మంగళ హారతులతో పాల్గొన్నారు. గవిమఠం ఆవరణంలో ఉన్న బావివద్ద నిమజ్జనం చేశారు.

● కణేకల్లు: మండల కేంద్రంలో నేసేపేట, సిద్ధప్పగుడి ఏరియా, బీరప్పగుడి కాలనీతో పాటు బండేమూలలో ప్రతిష్ఠించిన గౌరమ్మదేవి విగ్రహాలను గ్రామపురవీధులలో ఆదివారం ఊరేగించారు. శ్రీచిక్కణ్ణేశ్వర చెరువులో నిమజ్జనం చేశారు. అధిక సంఖ్యలో మహిళలు హారతులతో పాల్గొన్నారు.

● బొమ్మనహాళ్ : బొమ్మనహాళ్‌తోపాటు, కల్లుహోళ్ల, గోనేహాళ్, కోళగానహళ్లి, మైలాపురం తదితర గ్రామాల్లో గజగౌరీ అమ్మవారి నిమజ్జనం కార్యక్రమాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఆదివారం వెకువజామున ఊరేగించి ఉదయం 11 గంటలకు హెచ్చెల్సీ కాలువ, వేదావతి హగరి నీటిలో నిమజ్జనం చేశారు. గజగౌరీ వేడుకల సందర్భంగా కోళగానహళ్లిలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. విజేతలకు టీడీపీ నాయకుడు కావాలి ప్రభాకర్‌నాయుడు బహుమతులు అందజేశారు.



సమావేశంలో పాల్గొన్న యాదవులు

యాదవుల ఆత్మీయ సమావేశం

కళ్యాణదుర్గం, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): స్థానిక శ్రీకృష్ణ మందిరంలో యాదవుల ఆత్మీయ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. రాజకీయంగా ఏ విధంగా బలోపేతం కావాలనే విషయపై వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని యాదవులు పాల్గొన్నారు.

సీఐ క్షమాపణ చెప్పాలి: వీహెచ్‌పీ, బీజేపీ

తాడిపత్రి, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): స్థానిక అంబేద్కర్‌నగర్‌లో ఒక ప్రార్థన మందిరాన్ని అనధికారికంగా నిర్మిస్తున్నారని సీఐ ఆరోహణరావుకు ఫిర్యాదు చేస్తే.. ఆయన తమనే తీవ్ర పదజాలంతో దూషించారని, సీఐ వెంటనే క్షమాపణ చెప్పాలని వీహెచ్‌పీ, బీజేపీ నాయకులు రాధాకృష్ణ, లక్ష్మీనారాయణ, ప్రతాప్‌రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక శ్రీరాములపేటలో వీహెచ్‌పీ కార్యాలయంలో వారు ఆదివారం మాట్లాడుతూ.. ప్రార్థన మందిరం అక్రమ నిర్మాణం విషయాన్ని మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ దృష్టికి కూడా తీసుకెళ్లామని, నిర్మాణ పనులు ఆపాలని వారు నోటీసులు పంపించినా పట్టించుకోవడం లేదని అన్నారు. దీంతో విషయాన్ని సీఐ దృష్టికి తీసుకొని వెళ్తే.. ఆయన తమనే పరుష పదజాలంతో దూషించాడని వాపోయారు. ఈ విషయాన్ని మంత్రి సత్యకుమార్‌యాదవ్, రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, జిల్లా అధ్యక్షుడు రాజేష్, రాష్ట్ర కార్యదర్శి నందిరెడ్డి శ్రీనివాసులుకు తెలిపామన్నారు.

పదేళ్లుగా.. నిరుపయోగంగా..!

● శిథిలావస్థలో హార్టికల్చర్ కార్యాలయ భవనం

యాడికి, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): యాడికిలో రూ. లక్షల ప్రజాధనం వెచ్చించి నిర్మించిన హార్టికల్చర్ కార్యాలయ భవనం పదేళ్లుగా నిరుపయోగంగా ఉంది. హార్టికల్చర్ కార్యాలయంలో అధికారులు అందుబాటులో ఉండి ఉద్యానరైతులకు సేవలు అందించాల్సి ఉంది. కానీ అధికారులు లేని కారణంగా హార్టికల్చర్ కార్యాలయ భవనం మూతపడింది. దీంతో ఉద్యాన రైతులకు ఏ అవసరం వచ్చినా తాడిపత్రి ఉద్యానవనశాఖ అధికారి కార్యాలయానికి వెళ్లవలసి వస్తోంది. మండలంలో ఉద్యానపంటలు అరటి, నిమ్మ, జామ, దానిమ్మ, అల్లనేరేడు, చీనీ, టమోటా, మిరప, వంగ, మునగ తదితర పంటలు వేల ఎకరాల్లో సాగుచేస్తారు. ఉద్యాన పంటల సాగులో మెలకువలు, పంటలను ఆశించే చీడల నివారణ, అధిక దిగుబడులకు ఉపయోగించాల్సిన పద్ధతులు తదితర సలహాలు, సూచనలు అందించే అధికారులు మండలంలో అందుబాటులో లేక ఉద్యాన రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు చొరవ చూపి హార్టికల్చర్ కార్యాలయ భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని, ఉద్యానశాఖ అధికారులు మండలస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఉద్యాన రైతులు కోరుతున్నారు.



నిరుపయోగంగా ఉన్న హార్టికల్చర్ కార్యాలయ భవనం

పూర్వ విద్యార్థుల సమావేశం

కూడేరు, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997-2002 మధ్య పదో తరగతి చదివిన విద్యార్థులు అదే పాఠశాలలో ఆదివారం సమావేశమయ్యారు. నాటిగురువులను సన్మానించారు. మధ్యాహ్న భోజనం తయారు చేసేందుకు రూ.1.05 లక్షలతో షెడ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. అనారోగ్యంతో బాధపడుతున్న తోటి విద్యార్థి వీరాంజినేయులుకు రూ.15వేలు అందజేశారు.



వంతెనకు రక్షణ గోడలు లేక ప్రమాదాలు



పుట్లూరు, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల దగ్గర ఉన్న హెచ్చెల్సీ కాలువపై ఉన్న బ్రిడ్జికి రక్షణ గోడలు లేక పోవడంతో పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. నిత్యం ఈ వంతెనపై తహసీల్దార్, ఎంపీడీఓ, పోలీస్‌స్టేషన్, ఐకెపీ, ఆదర్శపాఠశాల, హౌసింగ్, వ్యవసాయ కార్యాలయాలకు ప్రజలు, విద్యార్థులు, అధికారులు వెళ్తుంటారు. అంతేకాకుండా ఈ వంతెనపై చింతకుంట, కందికాపుల, కడవకల్లు, ఏ. కొండాపురం తదితర గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. రద్దీగా ఉండే ఈ రహదారిలోని ఈ వంతెనకు సుమారు 15ఏళ్ల నుంచి రక్షణ గోడలు లేవు. హెచ్చెల్సీ అధికారులను, ప్రజాప్రతినిధులు స్పందించి రక్షణ గోడలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్థులు కోరుతున్నారు.

మహిళా రైతుపై దుండగుల పగ

● 8 ఎకరాల్లో జొన్నపంట ధ్వంసం ● కురువళ్లిలో కలకలం



ధ్వంసమైన జొన్న పంటను చూపిస్తున్న బాధితురాలు రత్నమ్మ

బొమ్మనహాళ్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): రైతు కష్టాన్ని కరుణ లేకుండా తుడిచేసిన ఘటన మండలంలోని కురువళ్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బాధితురాలు రత్నమ్మ, అమె కుమారుడు ఆశోక్ తెలిపిన వివరాలు మేరకు.. గ్రామ పొలంలోని 18ఎ1 సర్వే నెంబర్‌లో 8 ఎకరాల భూమిలో జొన్న పంట సాగు చేశారు. శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పొలంలోకి వెళ్లి చేతికి వచ్చిన పంటను నాశనం చేశారు. ఆదివారం ఉదయం పొలానికి వెళ్లిన రత్నమ్మ దృశ్యం చూసి షాక్‌కు గురయ్యారు. ఆరుగాలం కష్టపడి సాగుచేసిన పంటను ఒక్కరాత్రిలో నాశనం చేశారు. పంట పెట్టుబడులకు రూ.2.50 లక్షలు ఖర్చుచేసినట్లు వారు తెలిపారు. తమ కష్టాన్ని నేలపాలు చేశారని రత్నమ్మ, అమె కుమారుడు ఆశోక్ ఆవేదన వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా తమ బంధువులతో భూవివాదం కొనసాగుతుందని, అదే పగతోనే పంటను ధ్వంసం చేసి ఉంటారని ఆశోక్ అనుమానం వ్యక్తం చేశారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు చెప్పారు.

12న అభివృద్ధి పనులకు భూమిపూజ

తాడిపత్రి, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): పట్టణంలో పలు అభివృద్ధి పనులకు బుధవారం స్థానిక ఎమ్మెల్యే జేసీ అశ్మిత్‌రెడ్డి భూమిపూజ చేస్తారు. స్థానిక సంజీవనగర్‌లోని సాయిబాబా ఆలయం దగ్గర రూ.34లక్షలతో అభివృద్ధి పనులు, భగత్‌సింగ్‌నగర్ వాటర్‌ట్యాంక్ పక్కన ఆశ్రమం వద్ద రూ.12.50 లక్షలతో ఎక్స్‌టెన్షన్ రోడ్డు, డ్రైనేజీ పనులు, శ్రీకృష్ణదేవరాయ విగ్రహం వద్ద రూ.18లక్షలతో భూగర్భడ్రైనేజీ పనులకు, నంద్యాలరోడ్డు సమీపంలోని విశాల్ మెగా మార్ట్ వెనుక భాగాన రూ.36 లక్షలతో తాగునీటి పైప్‌లైన్‌కు, జయనగర్‌కాలనీలో రూ.24 లక్షలతో ఎక్స్‌టెన్షన్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తారు.

న్యూస్ బాక్స్

కమ్మ సేవాసంఘం ఆధ్వర్యంలో వనమహోత్సవం



బహుమతులను అందజేస్తున్న నాయకులు

గుంతకల్లుటౌన్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): స్థానిక శ్రీ శంకరానందగిరిస్వామి జూనియర్ కళాశాలలో ఆదివారం కమ్మసేవా సంఘం ఆధ్వర్యంలో వనమహోత్సవాన్ని నిర్వహించారు. ఉసిరి చెట్టు వద్ద ధాత్రి పూజ, రుద్రాభిషేకం నిర్వహించారు. ఆదోనికి చెందిన సుస్వరం నాగరాజాచార్యులు ఆధ్యాత్మికప్రవచనం చేశారు. భోజనం అనంతరం సంగీత విభావరి, పిల్లల భరతనాట్యం, కోలాట నృత్యం ప్రదర్శించారు. పిల్లలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమ్మసేవా సంఘం అధ్యక్షుడు డాక్టర్ పోలూరు రామమూర్తి, కార్యదర్శి గుండాల దామోదర్, కోశాధికారి వెంకటరమణ, ఉపాధ్యక్షులు బండారు రమేష్ పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ కమిటీ ఏకగ్రీవం



నూతన కమిటీ సభ్యులు

వజ్రకరూరు (ఉరవకొండ), నవంబరు 9(ఆంధ్రజ్యోతి): ఏపీటీఎఫ్ వజ్రకరూరు మండల శాఖ నూతన కమిటీని జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా వీ. వెంకటేశులు, అధ్యక్షుడిగా వై. విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ధనుంజయను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఘనంగా న్యాయ సేవా దినోత్సవం



మాట్లాడుతున్న న్యాయాధికారి శ్వేత

గుత్తి, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఏపీ బాలికల గురుకల పాఠశాలలో ఆదివారం జాతీయ న్యాయ సేవ దినోత్సవాన్ని జుడీషియల్ ఫస్ట్ క్లాస్ న్యాయాధికారి శ్వేత ఘనంగా నిర్వహించారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఉచితంగా న్యాయ సహాయం అందిస్తామన్నారు. అనంతరం పాఠశాలలో వంట గదిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ అడ్వకేట్ గంగాధర్, కోర్టు సిబ్బంది సాధిక్‌వలి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక



ఉరవకొండ, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): అనంతపురంలో ఆదివారం నిర్వహించిన తైక్వాండో పోటీల్లో స్థానిక ఉషోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు హఫీజ్ అహ్మద్, లీషాజ్‌రాజా గోల్డ్ మెడల్ సాధించారు. వీరు ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు కాకినాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని హెచ్‌ఎం జయప్రకాష్ తెలిపారు.

బిల్లులు మంజూరు చేయాలి

కళ్యాణదుర్గం, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): ఎస్టీ, ఎస్సీ, బీసీ హాస్టల్ వార్డెన్లకు బకాయి ఉన్న ఎనిమిది నెలలు బిల్లులను కూటమి ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ నాయక్ కోరారు. స్థానిక ఎస్టీ, ఎస్సీ, బీసీ హాస్టల్ ఆవరణలో ఆయన ఆదివారం మాట్లాడారు. సాంఘీక సంక్షేమ శాఖలో కార్యాలయంలో సీసీ కెమెరాలు పని చేయక పోవడంతో సిబ్బంది విధులను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు.

17న నంది విగ్రహం, ధ్వజస్తంభ ప్రతిష్ఠ

రాయదుర్గంరూరల్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని చదంగొల్లలదొడ్డి గ్రామ సమీపంలో లింగాలబండపై వెలసిన పశుపతినాథ్ ఆలయంలో ఈ నెల 17న నంది విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు తెలిపారు. 16న గంగపూజ, గణపతి, పూర్ణాహుతి హోమం తదితర పూజలు నిర్వహిస్తామన్నారు.

నిరుపయోగంగా గోదాములు

● ఏడాదైనా ప్రారంభానికి నోచుకోని వైనం
● ఇబ్బందులు పడుతున్న రైతులు



యాడికిలో నిర్మించిన గోదాము

యాడికి, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని యాడికి, వేములపాడు గ్రామాల్లో నిర్మించిన బహుళ ప్రయోజన సౌకర్య గోదాములు నిర్మించి ఏడాదైనా.. వాటిని నేటికీ ప్రారంభించలేదు. ఒక్కొక్క గోదామును సుమారు రూ.44 లక్షలతో నిర్మించిన అవి నిరుపయోగంగా పడి ఉన్నాయి. ధాన్యపు నిల్వలకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ధాన్యం నిల్వ చేసుకునే సౌకర్యం ఉంటే.. మంచి ధర వచ్చినప్పుడు వాటిని రైతులు విక్రయించుకొనే వెసులుబాటు ఉండేది. ప్రారంభానికి అధికారులు మీనమేషాలు లెక్కపెడుతున్నారు. ప్రస్తుత వర్షాకాలంలో రైతులు పంట దిగుబడిని ఆరబెట్టుకోవడానికి, నిల్వ చేసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ గోదాములను అందుబాటులోకి తీసుకొచ్చేలా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

వినియోగంలోకి తేవాలి: రామచంద్రారెడ్డి, వేములపాడు



పంట దిగుబడిని నిల్వ చేసుకోవడానికి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్లల్లో ఎక్కువ రోజులు నిల్వ చేసుకోలేక పంటలకు ధర లేకపోయినా అమ్ముకోవాల్సి వస్తోంది. బహుళ ప్రయోజన సౌకర్య గోదాములను వినియోగంలోకి తీసుకువస్తే రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

ఇబ్బందులు పడుతున్నాం: హనుమంతునాయుడు, యాడికి



బహుళ ప్రయోజన సౌకర్య గోదాములను అందుబాటులోకి తీసుకువస్తే రైతులు పంట దిగుబడి నిల్వ చేసుకోవడానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. వర్షాకాలంలో పాత ఇళ్లల్లో పంట దిగుబడిని నిల్వ చేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నాం. గోదాములను అందుబాటులోకి తీసుకురావాలి.

క్రైం న్యూస్..

ఘర్షణలో ఐదుగురికి గాయాలు

వజ్రకరూరు (ఉరవకొండ), నవంబరు 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని గూళ్యపాళ్యంలో ఆదివారం పొలానికి వెళ్లే రహదారి విషయంపై ఘర్షణ జరిగింది. ఆ గ్రామానికి చెందిన సంజప్ప రెండేళ్ల క్రితం ఓ పొలాన్ని కొన్నాడు. పూర్వకాలం నుంచి ఆ పొలం నుంచే రైతులు రాకపోకలు సాగించేవారు. గత కొంతకాలంగా మల్లికార్జున, మునిస్వామి, పెద్దన్న, లాలెప్ప, సూరెప్ప ఆ పొలం నుంచి వారి పొలానికి వెళ్లేందుకు ప్రయత్నించగా సంజప్ప అభ్యంతరం చెప్పాడు. దీంతో ఆదివారం ఇరువర్గాలు ఘర్షణ పడ్డాయి. సంజప్పతో పాటు అతని కుటుంబసభ్యులు ఐదుగురిపై రైతులు దాడి చేశారు. ఇందులో ఐదుగురు గాయపడగా.. వారిని ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

భూవివాదం..

పుట్లూరు, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎస్. వెంగన్నపల్లిలో భూ వివాదంలో ఆదివారం ఘర్షణ జరిగింది. బాలగుర్రమ్మపై పుల్లయ్య, అతని తల్లి వెంకటలక్ష్మి భూమి విషయంలో దాడి చేయడంతో ఆమె గాయపడ్డారు. కేసు దర్యాప్తులో ఉంది.

గొర్రెల దొంగల అరెస్ట్

గుత్తి, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): గొర్రెల దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి 16 గొర్రెలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ రామారావు ఆదివారం తెలిపారు. ఈనెల 5న మండలంలోని గొందిపల్లి గ్రామానికి చెందిన ఏడుగురు కాపర్లకు చెందిన గొర్రెలను చోరీ అయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. ఆదివారం గుత్తి ఫోర్ట్ రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న బయలు ప్రాంతంలో గొర్రెలతో ఉన్న టీ కొత్తపల్లి గ్రామానికి చెందిన పెనుగొండ నారాయణ, పెనుగొండ శ్రీనివాసులును అరెస్ట్ చేశారు. వారి వద్ద ఉన్న రూ.1.92 లక్షల విలువ చేసే 16 గొర్రెలను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ సురేష్, ఏఎస్ఐ ఆజాద్, సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థికసాయం అందజేస్తున్న టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు చింబిలి

తాడిపత్రి, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని గన్నెవారిపల్లి కాలనీ వాసి పూసల వ్యాపారి నడిపి రాముడు మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించాడు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు చింబిలి వెంకటరమణ కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించారు. రాముడు భార్య మద్దమ్మకు రూ.15వేలు ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట చింబిలి ప్రసాద్‌నాయుడు, రాము, సత్యం, ప్రకాష్‌రెడ్డి, రాంబాబు, నటరాజ్ ఉన్నారు.

● గుంతకల్లుటౌన్ : స్థానిక కసాపురం రోడ్డులో నివాసముంటున్న ఆటో డ్రైవర్ బెస్త నాగరాజు శనివారం రాత్రి గుండెపోటుతో మరణించాడు. బెస్త సేవాసంఘం నాయకులు ఆదివారం నాగరాజు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఇందులో ఆ సంఘం నాయకులు సత్యం కూల్‌డ్రింక్, శ్రీరామ్, ముత్యాలు, శివశంకర్, గోపాల్, సిద్దు, మారుతి పాల్గొన్నారు.

పంటలను రోడ్లపై ఆరబోయరాదు



రోడ్డుకు అడ్డంగా ఉంచిన మొక్కజొన్న మిషన్

విడపనకల్లు, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): రైతులు తమ పంటలను రోడ్లపై ఆరబెట్టుకోకూడదని విడపనకల్లు ఎస్ఐ ఖాజా హుస్సేన్ రైతులను ఆదివారం హెచ్చరించారు. మండలంలోని గడేకల్లు, కడదరబెంచి, తిమ్మాపురం, డొనేకల్లు పొలికి, అంచనహాలు, ఎన్ తిమ్మాపురం గ్రామాల్లోని రైతులను ఎన్ని సార్లు హెచ్చరించినా, రోడ్లపై ఉన్న తమ పంటను తొలగించడం లేదన్నారు. గుంతకల్లు-బళ్లారి 67 జాతీయ రహదారిపై ఆదివారం కొంత మంది రైతులు మొక్కజొన్న మిషన్‌ను అడ్డుగా పెట్టి ఆడించారని, ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే కఠిన చర్యలు తప్పవని ఆయన మరోసారి హెచ్చరించారు.

అన్నీ సగం.. సగం.. పనులే.!

● వైసీపీ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు
● అసంపూర్తిగా నాడు-నేడు పనులు
● ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు



మోపిడిలో నిలిచిపోయిన అదనపు గదుల నిర్మాణం

ఉరవకొండ, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో నేటికీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. రెండో విడత నాడు - నేడు పనులకు నిధులు విడుదల చేయకపోవడంతో అవి అర్ధాంతరంగా ఆగిపోయాయి. మొదటి విడత నాడు నేడు పనులు చేసిన తర్వాత ఆ పాఠశాలలను ఉన్నత పాఠశాలలోకి విలీనం చేశారు. దీంతో రూ.లక్షలు వెచ్చించి చేసిన పనులు నిరుపయోగం అయ్యాయి. వజ్రకరూరు మండలంలో 24 పాఠశాలలు, ఉరవకొండ మండలంలో 53 పాఠశాలలో రెండో విడత పనులు ఆగిపోయాయి. వజ్రకరూరు మండలంలోని పందికుంట పాఠశాలలో 207 మంది విద్యార్థులు ఉన్నారు. అక్కడ నిలిచిపోయిన గదుల్లోనే తరగతులు నిర్వహిస్తున్నారు. అక్కడ ఆరు గదులు మాత్రమే ఉన్నాయి. మరికొన్ని తరగతులను వరండాలో నిర్వహిస్తున్నారు. ఉరవకొండ మండలంలోని బూదగవి, మోపిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కూడా తరగతి గదుల కొరత ఉంది. రెండేళ్లుగా నాడు- నేడు పనులు నిలిచిపోయాయి. బూదగవిలో ఆర్ఎంఎస్ఏ కింద నిర్మించిన ల్యాబుల్లోనే తరగతులు నిర్వహిస్తున్నారు. ఆ రెండు పాఠశాలలోనూ మరుగుదొడ్ల నిర్మాణాలూ ఆగిపోయాయి. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై వజ్రకరూరు ఎంఈఓను వివరణ కోరగా నిలిచిపోయిన పాఠశాల వివరాలను ప్రభుత్వానికి పంపామన్నారు.



పందికుంటలో ఆగిన నిర్మాణ పనులు